
కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 14, ఏప్రిల్ 2025 16 పేజీలు

## హక్కుల సాధనతో పాటు బాధ్యతలు నెరవేర్చాలి




జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

9లో..



2లో..

# మోదీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ముందా?

- గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పైసలన్నీ కేంద్రానివే
- మోదీ పాలనను మరవొద్దు...బీజేపీ విడవొద్దు
- 'గావ్ చలో' కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: రేషన్ షాపుల ద్వారా పేదలకు బియ్యం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ "నేను అడుగుతున్నా...మీరు పేదలకు ఇచ్చే బియ్యం విషయంలో కిలోకు రూ.10లు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. కానీ మోదీ ప్రభుత్వం కిలోకు రూ.37లు ఖర్చు చేస్తోంది. ఇందులో ఎవరు గొ?"అని ప్రశ్నించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న పైసలతో ఇంతకాలం మంచి బియ్యం ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సన్న బియ్యం ఇస్తూ... మొత్తం ఖర్చంతా మాదేనని కాంగ్రెస్ చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు.



# పవనసుతునికి భక్తజన హారతులు

- కొండగట్టులోఅర్ధరాత్రి పోటెత్తిన అంజన్న దీక్ష స్వాములు
- మాల విరమించి ముడుపులు చెల్లించుకున్న భక్తులు
- జయంతికి పోటెత్తిన భక్తులతో మూడు గంటల ట్రాఫిక్ జామ్
- ఉత్సవాలకు హాజరైన 2 లక్షల మంది భక్తులు
- ముగిసిన చిన్న హనుమాన్ జయంతోత్సవాలు



2లో..


# ఆగం ఆగం గందరగోళం

- జగిత్యాల మున్సిపల్ వార్డులు 38 వార్డు నుండి 48 వార్డులకు మార్చిన వైనం
- పనిచేస్తున్న వెబ్ సైట్ అప్ లోడ్ అవుతున్న దరఖాస్తులు
- ఊపిరి పిలుచుకుంటున్న దరఖాస్తుదారులు




2లో..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల కోసం రాజీవ్ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కాగా జగిత్యాల జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవడానికి సిద్ధమైనారు. ఈ నేపథ్యంలో జగిత్యాల మున్సిపాలిటీలో గతంలో 38 వార్డులు ఉండగా వాటిని 48 మున్సిపల్ వార్డులుగా మార్చారు. కానీ రాజీవ్ యువ వికాసం పథకం వెబ్ సైట్ లో మాత్రం 48 వార్డుల గాను 38 వ వార్డులు ఉండడంతో దరఖాస్తుదారులు తీవ్ర నిరాశతో పాటు ఆందోళనలు చెందారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనే విషయం తెలియడంతో వార్త జాతీయ తెలుగు దినపత్రికలో ఆగం ఆగం గందరగోళం అనే కథనం ఈనెల 11 శుక్రవారం ప్రచురితమైంది. స్పందించిన ఉన్నతాధికారులు రాజీవ్ యువ వికాసం వెబ్సైట్లో ఉన్న 38 వార్డుల కు గాను 48 మున్సిపల్ వార్డులుగా మార్చారు. దీంతో దరఖాస్తుదారులు ఊపిరి పీల్చుకొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రాజీవ్ యువ వికాసం పథకం వెబ్సైటు పనిచేస్తుండడంతో దరఖాస్తుదారుల అప్లికేషన్లు అప్లోడ్ అవుతున్నాయి. వార్తలో వచ్చిన కథనంతోనే రాజీవ్ యు అవికాసం పథకం వెబ్సైట్లో జగిత్యాల మున్సిపాలిటీ 38 వార్డులు అని తప్పుగా పడగా వాటిని 48 వార్డులకు మార్చడంతో అప్లికేషన్లన్నీ అప్లోడ్ అవుతున్నాయని సంతోషంతో పాటు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.



# మోదీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ముందా?



### మొదటి పేజి తరువాయి..

"మీరు చెబుతున్నదే నిజమైతే రేషన్ బియ్యం కోసం కేంద్రం ఇస్తున్న పైసలు మాకు అక్కర్లేదు. మేమే కిలోకు రూ.50లు ఖర్చు పెట్టి పేదలకు సన్నబియ్యం అందిస్తామని కేంద్రానికి లేఖ రాసే దమ్ముందా?"అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. "మేం అడుగుతున్నదేంది? రేషన్ షాపులవద్ద ప్రధాని ఫోటో పెట్టాలని కోరుతున్నాం. పేదలకు అందిస్తున్న బియ్యంలో కేంద్రం వాటా ఉందని చెప్పమంటున్నాం. ఇదేమైనా తప్పా?"అని ప్రశ్నించారు.

బీజేపీ చేపట్టిన 'గావ్ చలో' కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లీనగర్ లో పర్యటించారు. ఊరంతా తిరిగి కేంద్ర సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులతో సమావేశమై కేంద్ర పథకాల అమలు, గ్రామ సమస్యలపై ఆరా తీశారు. గ్రామంలోని 84వ బూత్ లో స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. పచ్చదనాన్ని కాపాడాలంటూ మొక్కలు నాటారు. అంతకుముందు కేంద్ర సంక్షేమ పథకాల లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక బీజేపీ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు..

ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. 80 కోట్ల మంది పేదలకు ఉచిత బియ్యం ఇచ్చినం. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుండి బయటపడేసినం. 4 కోట్ల పేదలకు ఇండ్లను నిర్మించినం. మరో 3 కోట్ల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినం. 30 కోట్ల టాయిలెట్లు నిర్మించినం. 12 కోట్ల ఉజ్వల కనెక్షన్లు ఇచ్చినం.

బాధాకరమైన విషయం ఏందంటే నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలకు 4 కోట్ల ఇండ్లను నిర్మించింది. మరో 3 కోట్ల ఇండ్లను నిర్మించేందుకు సిద్ధమైంది. కానీ తెలంగాణలో మాత్రం ఇక్కడి పాలకులు 11 ఏళ్లుగా పేదలకు ఇండ్లను ఇవ్వకుండా వాళ్లకు గూడు లేకుండా చేస్తున్నారు. గతంలో కేంద్రం ఇండ్లను మంజూరు చేసినా కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కట్టలే. ఇప్పుడున్న ప్రభుత్వం ఏడాదిన్నరగా పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యకుండా పేదలకు గూడు లేకుండా చేస్తోంది. కేసీఆర్ పాలనలో కేంద్రం 2.4 లక్షల ఇండ్లను మంజూరు చేస్తే ఒక్క ఇల్లు కట్టలే. అవి పూర్తి చేస్తే మరో 5 లక్షల ఇండ్లను మంజూరు చేయిస్తామని మొత్తుకున్నా పట్టించుకోలే. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏడాదిన్నరగా ఒక్క ఇల్లు కూడా కట్టకుండా పేదలకు అన్యాయం చేస్తోంది.

రేషన్ షాపుల ద్వారా పేదలకు కేంద్రం ఉచితంగా బియ్యం అందిస్తుంటే.... మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుతో తెలంగాణలోని ఆసుపత్రుల్లో మాత్రమే ఉచితంగా చికిత్స చేసుకోవచ్చు. కానీ ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ఆ చికిత్సలు కూడా చేయడానికి ప్రైవేట్ ఆసుపత్రులు ముందుకు రావడం లేదు... కానీ మోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కార్డులిచ్చింది. ఈ కార్డు చూపిస్తే దేశంలో ఏ ఆసుపత్రిలోనైనా రూ.5 లక్షల దాకా ఉచితంగా ట్రీట్ మెంట్ చేసుకోవచ్చు. కానీ ఈ పథకాన్ని పూర్తిగా అమలు చేయకుండా పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారు.

పాలనలో రేవంత్ రెడ్డి సర్కార్ కేసీఆర్ పాలనను మించిపోతోంది. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. 6 గ్యారంటీల ఊసే లేదు. మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానని మాట తప్పారు. రైతులకు, నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదు. ఇదేందని అడిగితే అప్పులైనయ్... ఎవరూ నమ్మడం లేదని బుకాయిస్తున్నడు. అప్పులైన సంగతి ఎన్నికలకు ముందు తెలియదా? తెలిసి కూడా హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతోంది. స్మశాన వాటికలు, రైతు భరోసా కేంద్రాలు, వీధి దీపాలు సహా చివరకు మొక్కలు నాటేందుకు అయ్యే పైసలన్నీ కూడా మోదీ ప్రభుత్వమే ఇస్తోందన్నారు..

# సరైన రోగ నిర్ధారణ కేంద్రాన్ని ఎంచుకోవడం ముఖ్యం

**డిఎంహెచ్ఓ డాక్టర్ రవిరాథోడ్.**



**తొర్రూరు,ఏప్రిల్ 13,ప్రభాతవార్త,**

ఆరోగ్య విషయానికి వస్తే సరైన రోగ నిర్ధారణ కేంద్రాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యమని డిఎంహెచ్ఓ డాక్టర్ రవిరాథోడ్ అన్నారు.ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఎల్వైఆర్ గార్డెన్ రోడ్డులో ఎస్ఎస్ క్లినికల్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ కిన్నెర స్వాతి,డాక్టర్ కత్తి సంపత్ ఆధ్వర్యంలో అత్యాధునికి పరికరాలతో ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు.వివిధ వైద్య పరిస్థితులు అనారోగ్యాలను గుర్తించడానికి ఈ ల్యాబ్‌లు సహాయపడుతాయని ఇవి వైద్యులచే రోగి యొక్క వైద్య చరిత్రను సేకరిస్తారన్నారు.అనంతరం డాక్టర్ కత్తి సంపత్ మాట్లాడుతూ రోజు రోజు అభివృద్ధి చెందుతున్న తొర్రూరు పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు అందుబాటు ధరలో ఖచ్చితమైన వైద్య పరిక్షలు నిర్వహించేందుకు ఖర్చుకు వెనకాడకుండా సాంకేతిక పరికరాలతో రోగ నిర్ధారణ పరిక్షలు చేయాలనే లక్ష్యంతో ల్యాబ్‌ను ప్రారంభించామని అన్నారు.అనేక రకాలైన పరిక్షలు అతి తక్కువ ధరలో చేస్తామని తెలిపారు.కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్,డాక్టర్ కె రాజేందర్ రెడ్డి,డాక్టర్ కె యాదగిరి రెడ్డి,చాంభర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్,మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన జగ్గారావు,డాక్టర్ మనోహర్ష తదితరులు పాల్గొన్నారు.

# పవనసుతునికి భక్తజన హారతులు



**మల్యాల (జగిత్యాల జిల్లా) ప్రభాతవార్త**

రామ లక్ష్మణ జానకి.. జై బోలో హనుమాన్ కి.. జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న క్షేత్రం దద్దరిల్లిపోయింది, హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా వేలాదిగా దీక్షలు చేపట్టిన భక్తులు మాల విరమణకు శనివారం రాత్రి నుండి వేలాదిగా వాహనాలలో కొండపైకి చేరడంతో అంజన్న క్షేత్రం కాషాయ దండు తో పులకరించిపోయింది, తమ దీక్ష విరమణ కోసం వందలాది కిలోమీటర్ల నుండి పాదయాత్రలు చేస్తూ నగర సంకీర్తనలతో హనుమాన్ నామస్మరణతో కొండపైకి వచ్చిన భక్తులతో శనివారం రాత్రి 8 నుండి తెల్లవారు 4 గంటల వరకు అంజన్న క్షేత్రం ఒక్కసారిగా రద్దీమయం కాగా, దీక్షల విరమణ, కోనేరులో స్నానం, శ్రీ స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉన్నారు,, జయంతి పురస్కరించుకొని దీక్షలు చేపట్టిన భక్తులు మాల విరమణకు వేల సంఖ్యలో కొండగట్టు చుట్టుముట్టడంతో ఒకవైపు భక్తుల రద్దీ, మరొకవైపు దీక్ష స్వాములతో పోటెత్తగా, అదుపు చేసేందుకు అర్ధరాత్రి వేళ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ జయంతిని సాఫీగా కొనసాగించ్చే దుకు ఎప్పటికప్పుడు వాకీ టాకీలతోచర్యలు తీసుకున్నారు, దొంగల మరి రోడ్డు నుండి వైద్య జంక్షన్ వారికి అర్ధరాత్రి వేళ వాహనాలు భక్తులతో ట్రాఫిక్ జామ్ ఏర్పడగా పోలీసులు వాటిని నియంత్రించేందుకు రెండు గంటలు పట్టింది, గుంపులుగా వచ్చిన దీక్ష చేపట్టిన స్వాములు మాల విరమణ చేసుకుని ముడుపులు చెల్లించుకుని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా సుమారు రెండు లక్షలకు పైగానే భక్తులు శ్రీ స్వామివారి దర్శించుకున్నట్టు అంచనా వేస్తున్నారు,,

### అంజన్న భక్తుల నగర సంకీర్తన హోరు

జయంతి ఉత్సవాల సందర్భంగా దీక్షలు చేపట్టిన భక్తులు కొండపైకి చేరే సమయంలో నగర సంకీర్తనలు, జైశ్రీరామ్ ,,జై హనుమాన్ నినాదాలతో హోరెత్తించారు, వివిధ ప్రాంతాల నుండి బైక్ ల ద్వారా హనుమాన్ జంటలతో నినాదాలు చేస్తూ ర్యాలీ ద్వారా చేరుకున్నారు, కాలినడకన వచ్చే భక్తులు, సోదర ప్రాంతాల నుండి వాహనాలను వచ్చిన కాషాయ దండు కొండగట్టు శనివారం రాత్రి ఆలయం చుట్టూ ముట్టడంతో కొండగట్టు అంజన్న నామస్మరణతో భక్తులు తమ భక్తి భావాన్ని చాటుకున్నారు,

### శ్రీ స్వామి వారికి విశేష పూజలు పూజలు

అంజన్న జయంతి ఉత్సవాల భాగంగా మూడవరోజు ఆదివారం శ్రీ స్వామివార్లకు ఆలయ అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు





నిర్వహించారు, ఈ సందర్భంగా మూల విరాట్ కి పట్టు వస్త్రాలు అలంకరణతో పాటు ప్రత్యేక అభిషేకాలు, సహస్ర పుష్పాలంకరణ, అరటి పండ్లు సమర్పించి, సహస్ర నాగవల్లి అర్చన, విశేష పూజలను నిర్వహించారు, అదేవిధంగా ఆలయ క్షేత్ర పాలకుడు శ్రీ బేతల స్వామి వారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు, ఈ సందర్భంగా అనేకమంది భక్తులు బేతల స్వామి వారిని కూడా దర్శించుకున్నారు, అక్కడే ఉన్న అల్లుబండ వద్ద కూడా తమ కోరికలను నెరవేరాలని భక్తులు రూపాయి బిళ్ళతో అల్లు బండతో తమ బహారాన్ని స్వామివారికి సమర్పించుకున్నారు,

### కొండగట్టులో మకాం వేసిన జిల్లా కలెక్టర్ ఎస్పీ

కాగా జయంతి సందర్భంగా ఎటువంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్లు శనివారం అర్ధరాత్రి నుండి కొండగట్టులోనే మకాం వేశారు, అర్ధరాత్రి పోటెత్తిన భక్తులకు ఎటువంటి ఇక్కట్లు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు, ఆయనతోపాటు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, డిఎస్పి రఘు చందర్ సిఐ నీలం రవి మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ లతోపాటు 900 మంది సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సిబ్బంది అహర్నిశలు ఉత్సవాల విధుల్లో కృషి చేశారు,

### భక్తుల సేవలో ఉత్సవ కమిటీ సభ్యులు

అంతేకాకుండా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు ఎండోమెంట్ కమిషనర్ నియమించిన జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు సంతప్రకాష్ రెడ్డి, కంచర్ల లక్ష్మణ చారిలు కూడా ఉత్సవానికి హాజరైన భక్తులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి తమ సేవలందించారు,

# ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన దేశంలో కుల వ్యవస్థ

- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు
- పెద్దపల్లిలో సామాజిక న్యాయ సాధన ఉద్యమ క్యాంపెయిన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన దేశంలో కుల వ్యవస్థ ఉందని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు అన్నారు. సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్‌లో భాగంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఐటిఐ గ్రౌండ్ నుంచి కమాన్ జెండా మజీద్ వేదిక బస్టాండ్ వరకు 2బైక్ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని, మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ దేశంలో కొనసాగడం అమానుషమని, కులం, మతం, ప్రాంతం, లింగ బేదం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజలను, కార్మికవర్గాన్ని ఐక్యం కానివ్వకుండా దారికడ్డంగా, ముళ్ళ కంచెలా ఉన్నాయని అన్నారు. దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలక వర్గాలు కార్మిక వర్గంలో సున్నితమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నారని, దాంతో కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయని ఆరోపించారు. సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణిచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారి సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు తన ఆవిర్భావం నుంచి పని చేస్తుందని, సామాజిక అణచివేత, వివక్ష, దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామికవర్గ ఐక్యత కోసం కృషి చేస్తున్నదని అన్నారు.!! శ్రమ దోపిడి, సామాజిక అణచివేత, వివక్షల అంతంకై పోరాడుదామని, ఈ క్యాంపెయిన్‌లో సిఐటియు అనుబంధ సంఘాలన్ని భాగస్వాములు కావాలని, రాష్ట్ర కార్మిక వర్గంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ విజయవంతం చేయాలని సిఐటియు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా సీపల్లి రవీందర్, కమిటీ సభ్యులు ఎండి. ఖాజా, నాయకులు బొంకూరు సాగర్, నరేష్, అశోక్, శ్రావణ్ నవీన్, ముస్తఫా, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుల స్నేహం కలకాలం కలిసి ఉండేది

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

బాల్య మిత్రుల స్నేహం కలకాలం ఉండేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణా రావు అన్నారు. మండలంలోని నరసయ్యపల్లి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున 1980-81 ఎస్ ఎస్ సి బ్యాచ్ సుల్తానాబాద్ జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలోఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ఎలాంటి కల్మషం సువార్థలు లేనిది బాల్య స్నేహితులదేనిని అన్నారు. దైనందిన జీవితంలో స్నేహితులు కలుస్తుంటారని వెళుతుంటారని, కలకాలం నిలిచేది బాల్య స్నేహమేనని చెప్పారు. బాల్య మిత్రుల మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెస్తూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఎంతో ముదా వాహమని ఎమ్మెల్యే కొనియాడారు. గురువులను సన్మానించడం మన సంస్కృతిలో ఒక భాగమన్నారు. తమకు విద్యా బుద్ధులు చెప్పిన గురువులను సత్కరించడం అభినంద నీయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి



అన్నయ్య గౌడ్, పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వాహకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కొల్లూరి అశోక్, నగునూరి అశోక్, రవీందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరం

**పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కృష్ణప్రియ**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. శనివారం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఒకినవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ చీఫ్ ఎగ్జామినర్, బ్లాక్ బెల్ట్ వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ క్రీడాకారులను అభినందిస్తూ కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఏకాగ్రత, పట్టుదల, మెమొరీ పవర్, సాహసం పెరుగుతుందని, ఆత్మరక్షణకు తోడ్పడుతుందని అన్నారు. గ్రాండ్ మాస్టర్ కే వసంత్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు కరాటే, మార్షల్ ఆర్ట్స్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు . చిన్న వయసులోనే కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల మెంటల్ గా స్టామినా కూడా పెరుగుతుందని, రోగాలను దూరం చేస్తుందని, తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ కనకేష్, పీఈటీలు సత్యం, ఇక్బాల్, సతీష్, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే విజయరమణారావుకి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, అలాగే ఆ లక్ష్మీనరసింహస్వామి కృపా కటాక్షాలు ప్రజలపై ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి వ్యవసాయ మార్కెట్ చెర్మన్ గండు సంజీవ్, దూళికట్ట సింగల్ విండో చెర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, మాజీ ఎంపీటీసీ గొట్టిముక్కల రజిని రవీందర్ రెడ్డి, ఆలయ ఈవో బోడక సదయ్య, దారబోయిన నర్సింహ యాదవ్, కొమ్ము పోచాలు, సిరికొండ కొమురయ్య, కొమ్ము రాజేశం,



కృష్ణ రెడ్డి, ఈర్ల స్వామి, వెంకటేష్, బండి స్వామి, పెసరి స్వామి, ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితునికి ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎన్టీపీసీ పికె రామయ్య కాలనీలో నివాసముంటున్న మారపల్లి సాంబయ్య గత కొంత కాలంగా గుండె, షుగర్ సంబంధిత వ్యాధులతో బాధ పడుతుండగా, పిఎన్ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు పెండ్రు డ్విలెట్ ఆదివారం 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ముందుగా అనారోగ్య బాధితున్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెండ్రు ప్రజ్వల, ప్రధాన కార్యదర్శి మారం రాజ్ కుమార్, కోశాధికారి పెండ్రు జీవన్, కార్యనిర్వాహక సభ్యులు దాసరి బాలకృష్ణ, సలిగంటి సుమంత్, స్వచ్ఛంద కార్యకర్తలు దాసరి రమేష్, కాంపల్లి శ్యాం సుందర్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎలుగుబంటి దాడిలో యువకునికి గాయాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున బాణాల హరీష్ అనే యువకుడిని ఎలుగుబంటి దాడి చేసి గాయ పరిచింది. ఆదివారం బహిర్భూమికి వెళ్తున్న హరీష్ గ్రామ శివారులో ఎలుగుబంటిని చూసి తప్పించుకో వడానికి ప్రయత్నించిన అది దాడి చేయడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. వెంటనే అతడిని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. కాగా గత కొన్ని రోజుల నుండి ఎలుగుబంటి గ్రామ శివారులో కనపడుతుందని అటవీ అధికారులకు తెలియజేసిన స్పందించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే అటవీశాఖ అధికారులు స్పందించి ఎలుగుబంటిని బంధించి ప్రజలను దాని నుండి కాపాడాలని కోరుతున్నారు.

## వేములవాడలో యువకుడి దారుణ హత్య

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో యువకుడిని గొడ్డలితో నరికి హత్య చేసిన ఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే వేములవాడ మండలం నాగయ్యపల్లికి చెందిన చెట్టిపల్లి పర్శ రాములును కోనాయిపల్లి కి చెందిన బైరెడ్డి మరో ఇద్దరు గొడ్డలితో తలపై నరికి అతి కిరాతకంగా హత్య చేశారు. మృతుడు పర్శరాం ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. పర్శరామును హత్య చేసిన వ్యక్తి బైరెడ్డి మృతుడు స్నేహితులు. వీరిద్దరి మధ్య పాత కక్షల నేపథ్యంలో హత్య జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే హత్య చేసిన వ్యక్తి సోషల్ మీడియా లో గొడ్డలి చూపిస్తూ బైరెడ్డి అంటే ఎందో తెలుసా ఎవ్వరిని విడిచిపెట్ట అంటూ వీడియో పోస్ట్ చేశాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కుటుంబ ఆరోగ్య పరిస్థితులపై విరక్తి చెంది ఆత్మహత్య

చిగురుమామిడి, ప్రభాతవార్త:

శనివారం రోజున చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన తమ్మిశెట్టి లక్ష్మి (75) అను ఆమె తనకు ఉన్నటువంటి అనారోగ్య పరిస్థితుల వలన గత సంవత్సరం క్రితం ఎడమ కాలు తొంటి విరిగి ఆపరేషన్ అయినందున, గత మూడు నెలల క్రితం కూడా అదే కాలుకు ఆపరేషన్ అయి అట్టి బాధ భరించలేక, భర్త ఆరోగ్య పరిస్థితి కూడా బాగాలేక శనివారం రోజున సాయంత్రం మూడున్నర గంటల సమయంలో జీవితంపై విరక్తి చెంది తన ఇంట్లో ఉన్నటువంటి కిరోసిన్ ఒంటిపై పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య కు ప్రయత్నించగా చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కరీంనగర్ కు తరలించి చికిత్స పొందుతూ మరణించినట్లు మృతురాలి పెద్ద కొడుకు అయిన తమ్మిశెట్టి రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందెబోయిన శ్రీనివాస్ తెలిపారు.

## అనుమానస్పద స్థితిలో మహిళ మృతి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన ఒక మహిళ అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఎస్సై మామిడాల సురేందర్ తెలిపారు ఈ మేరకు బీసీ కాలనీకి చెందిన గాజుల కనక లక్ష్మి అనుమానస్పద స్థితిలో మృతి చెందిందని మెడలో ఉన్న రెండు తులాల పుస్తెలతాడు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు శనివారం రాత్రి అనుమానస్పదంగా మృతి చెందినట్లు తెలిపారు మృతురాలి కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 17న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 17న లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రెసిడెంట్ లయన్ నార్ల ప్రసాద్, సెక్రటరీ లయన్ మామిడిపల్లి శ్రీధర్, కోశాధికారి లయన్ కోదాటి ప్రవీణ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని అడ్డగుంటపల్లిలో ఆర్యవైశ్య భవన్‌లో ఈ ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని చేపట్టడం జరుగుతుందని, ఈ నెల 17 ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని శిబిరం నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రి సొంత డబ్బులతో తీసుకెళ్లి తీసుకు రావడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ చేయించుకునే వారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డుల జిరాక్స్, ఒక ప్లేట్, గ్లాస్, దుప్పటి తెచ్చుకోవాలని సూచించారు.

# రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటాం

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం**
**దేశాయపేట లో 20 లక్షలతో ఎరువుల గోదాం నిర్మాణానికి భూమి పూజ**



**మేడిపల్లిభీమారం, ప్రభాతవార్త** రైతులు పండించిన చివరికి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగు తుందని ప్రభుత్వ విప్ వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మేడిపల్లి, భీమారం మండల పరిధి లోని వ్నల్లపల్లి, మన్నెగూడెం, ఈదుల లింగంపేట గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, కట్లకుంట, వ్నల్ల పల్లి, దమ్మనపేట, మన్నెగూడెం,ఈదుల లింగం పేట, దేశాయిపేట గ్రామాల్లో రూ. 1 కోటి 89 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నా మని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగోలు కేంద్రాలను వారికి కేటాయించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని, రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామన్నారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని,సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తుందని తెలిపారు.పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, కలెక్టర్, అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివ రించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసు కుంటున్నామని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిగ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు..1 కోటి 89 లక్షలతో మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగిందన్నారు.. రానున్న రోజుల్లో ఉమ్మడి మేడిపల్లి మండలన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి,రమేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్మ్యాదం వినోద్, మాజీ సర్పంచ్ బొంగోని రాజా గౌడ్, చేపూరి నాగరాజుసాయని గంగారెడ్డి,నవీన్ రెడ్డి, స్వామిగౌడ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

*కథలాపూర్ ( ఏప్రిల్ 13 ఆదివారం)*



క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుందనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం కథలపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కథలపుర్ మండల ప్రీమియం లీగ్ 2025 క్రికెట్ పోటీల బహుమతి ప్రదానోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. అనంతరం బొమ్మెన గ్రామంలో 20 లక్షల ఈజీఎస్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పలు సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు..వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు.పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు...యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండలన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి నాగరాజు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్, పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య, జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, రాష్ట్ర ఫిషర్ మెన్ కమిటీ సభ్యులు కల్లెడ గంగాధర్, వెలిచాల సత్యనారాయణ , వేగ్యారపు శ్రీహరి, పిడుగు తిరుపతిరెడ్డి, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏకీన్ పూర్ లో మల్లికార్జున స్వామి బోనాలు

*కోరుట్ల, ప్రభాతవార్త*



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎక్కినపూర్లో శ్రీ మల్లికార్జున స్వామి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. ఈ బోనాల కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి ఒక బోనం చొప్పున పెద్ద సంఖ్యలో భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి మల్లన్న స్వామికి సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాలు గాని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, లక్ష్మన్, మురళి, శంకర్ రెడ్డి, వెంకట్, భాస్కర్, వి డి సి సభ్యులు ఆయా కుల సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

*కోరుట్ల, ప్రభాతవార్త*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అమలు పరచడంలో అంబేద్కర్ స్ఫూర్తికి పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని ఐదవ 20వ వార్డులలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా ఆదివారం పాదయాత్ర నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఐదవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వెంకటస్వామి, 2వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చిట్యాల లక్ష్మీ నారాయణ, మ్యాకల నర్సయ్య, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఏ ఆర్ అక్బర్, వాసం అజయ్, నేము రి భూమయ్య, నజ్జు, రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డులోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



# వృద్ధులకు ఉచితంగా రక్త పరీక్షలు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



వృద్ధుల సంక్షేమ సంఘం కోరుట్ల వారి ఆధ్వర్యంలో ప్రసాద్ డయాగ్నస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో 60 సంవత్సరాల వయసు నిండిన వయోవృద్ధులకు ఉచితంగా రక్త నమూనాల ఉచిత కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 72 మంది వృద్దులకు రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వృద్ధుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, అధ్యక్షులు రాచకొండ పెద్ద దేవయ్య, ఉపాధ్యక్షులు శికారి గంగాధర్, ఎండి మోలా నా, సత్తార్,చింతా భూమేశ్వర్, గోపం లక్ష్మీ నారాయణ, కవి, రచయిత రాస భూమయ్య, ల్యాబ్ టెక్నీషియన్ వనమాల ప్రసాద్, సిబ్బంది ఎన్నం రాధా,సుతారి రాములు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బిజెపి నాయకులు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు డా" యాదగిరి బాబు సూచనలతో కోరుట్ల పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహాన్ని శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉత్సవాల కన్వీనర్ సుధవేణి మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, సాడిగే మహేష్, బూత్ అధ్యక్షులు సంపతి మల్లేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన్నెగూడెం పల్లగుట్టపైన నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలకు విరాళం



**భీమారం, ప్రభాతవార్త** భీమారం మండలం లోని మన్నెగూడెం గ్రామంలో గల పల్లగుట్టపై ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్న దేవా లాయాలకు కోరుట్ల పట్టణా నికి చెందిన డాక్టర్ రేగొండ రాజేష్ రూ. 50వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్నెగూడెం గురు స్వామి కొండ కిషన్ గౌడ్, చెన్న మనేని సత్యారావు, రమేష్, కోమటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన అధ్యక్షునికి సన్మానం

*కోరుట్ల, ప్రభాతవార్త*



బార్ అసోసియేషన్ కోరుట్ల అధ్యక్షునిగా బైరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కస్తూరి రమేష్ ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా వారి చిన్ననాటి మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గుర్రాల ప్రవీణ్, వెలువయి శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, నాగరాజు, విజయ్, ఉస్మాన్ పాషా, ప్రదీప్, రతన్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ సవరణ బిల్లు రద్దు చేయాలి

**- టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**-ఎంప్లాయిస్ వాయిస్ ఆధ్వర్యంలో చర్చావేదిక**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:
పెన్షన్లకు కోతలు పెట్టే కేంద్ర ప్రభుత్వము లోక సభ లో ఆమోదించుకున్న పెన్షన్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేసుకోవాల ని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక అభిమానుల ఆధ్వర్యంలో "పాత పెన్షన్ దారులకు హాని చేసే బిల్లు సవరణ ను రద్దు చేసుకోవాలి "అనే విషయంలో జిల్లా స్థాయి చర్చావేదిక నిర్వహించారు.ఈ వేదికలో ప్రధాన వక్తగా టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ 20252026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక సభలో గుట్టు చప్పుడు కాకుండా పెన్షన్ సవరణ బిల్లును కేంద్రం ఆమోదింప జేసుకోవడం పాత పెన్షన్ దారులకు గొడ్డలి పెట్టుగా పేర్కొన్నారు.పెన్షనర్లను పాత,కొత్త పెన్షన్ దారులుగా విడదీయడం ఈ బిల్లులోని ముఖ్యవిషయమన్నారు.ఈ బిల్లులోని సవ రణల ద్వారా వేతన సవరణల ఫలి తంగా వచ్చే లాభాలను వేతన కమిషన్ సిఫార్సు లు అమలైన తేదీ తర్వాత పదవీవిరమణ పొందిన ఉద్యోగులకే వర్తిస్తాయి.ఆ తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు పేకమిషన్ చేసిన సిఫార్సు చేసిన లాభాలు వర్తించవు.పెన్షన్ హక్కులు, లాభాలు ఎవరికి వర్తించాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది .పెన్షనర్లను పదవీవిరమణ తేదీ ఆధారంగా వేరు చేయడం ఆసమంజసమని గతంలో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని,ఈ సవరణ బిల్లు ఆతీర్పును నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంకు అధికారం కల్పిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లు చట్ట రూపం లోకి రాగానే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే పెన్షనర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని వ్యయసాయ మార్కెట్ పెన్షన్ దారుల జిల్లా అధ్యక్షుడు గౌరిశెట్టి విశ్వనాథం ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్లకు కోతలు పెట్టె కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లతో పాటు,అఖిల భారత స్థాయిలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు సంఘటితమై దేశ వ్యాప్తంగా సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించాల్సి న అవసరం ఉందని పెన్షన్ సవరణ బిల్లును రద్దు చేయాలని పలువురు వక్తలు కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ఈ చర్చావేదికలో సంధాన కర్తగా రిటైర్డ్ తహశీల్దార్ పి.సి.హన్మంత్ రెడ్డి ,పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంవిజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివా నందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్ ,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,జిల్లా,యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీర్ పూర్, ధర్మపురి బైక్ మెకానిక్ యూనియన్ల ఐక్యత

**-ఆపదలో ఉన్న మిత్రునికి**

**1 లక్ష 14 వేల ఆర్థిక సహాయం అందజేత**

**-యూనియన్ అంటే కుటుంబం మేమంతా**

**అన్నదమ్ములం అంటున్న బైక్ మెకానిక్‌లు**

బీర్‌పూర్ ప్రభాతవార్త:
జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన బొమ్మిడి తిరుపతి మెకానిక్ పనిచేస్తూ జీవనోపాధి సాగిస్తున్నాడు. కాగా ఇటీవల అతని బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి కోమాలోకి వెళ్లి సీరియస్ కండిషన్లో ఉన్నాడు. ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ట్రీట్మెంట్ కు చాలా ఖర్చవుతుంది అని తెలుసుకున్న తన తోటి మెకానిక్ మిత్రులు బీర్ పూర్, ధర్మపురి యూనియన్ సభ్యులు తమ తోటి మెకానిక్ అయినా తిరుపతికి చాలా పెద్ద కష్టం వచ్చిందని అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తన తోటి మెకానిక్ సభ్యులందరూ దాదాపుగా 32 మంది మెకానిక్ లు కలిసి తిరుపతి వైద్య ఖర్చుల నిమిత్తం ఒక లక్ష పద్నాలుగు వేల రూపాయల వరకు సేకరించి తమ యూనియన్ నుండి జమ చేసుకొని ఆదివారం రోజు తిరుపతి చికిత్స పొందుతున్న హైదరాబాదులోని ఆసుపత్రిలో అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మపురి, బీర్ పూర్ మెకానిక్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ తమంత ఒక కుటుంబంల కలిసి ఉంటామని తమ యూనియన్ లో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా తమ కుటుంబంలో అన్నదమ్ములకు కష్టం వచ్చినట్టుగా భావిస్తామని తమంత ఎప్పుడు అన్నదమ్ముల వలె కలిసి ఉంటామని సాధ్యమైనంత తొందరగా తిరుపతి ఆరోగ్య పరిస్థితి కుదుటపడాలని భగవంతుని



కోరుకుంటున్నామని తెలిపారు. తిరుపతి అనారోగ్య పరిస్థితి దృశ్య ఎవరైనా దాతలు పెద్దమనిషి చేసుకొని ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేస్తే అతనికి ఒక కొత్త జీవితాన్ని ప్రసాదించిన వారవుతారని తోచినంత సహాయం అందించగలరని తెలిపారు. సహాయం చేయద లచిన వారు బొమ్మిడి లక్ష్మి ్ర ఫోన్ పే నెంబర్ 9966820533 ద్వార సహాయ పడగలరని తెలిపారు.

# జగిత్యాల క్లబ్ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన చలివేంద్రం

## స్వాములకు మజ్జిక మరియు పండ్లు పంపిణి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రమైన పాత బస్టాండ్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న జగిత్యాల క్లబ్ కార్యవర్గ సభ్యులచే శనివారం రోజున ఉదయం 7.00గం.లకు జగిత్యాల క్లబ్ కార్యదర్శి ముస్కు రాంగోపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మరియు గౌరవ సభ్యుల గారిచే చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. హనుమాన్ జయంతి సందర్భంగా పాదయాత్ర చేసే స్వాములకు మజ్జిక మరియు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల క్లబ్ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే మొండయ్యకు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:
ఎన్టీపీసీ విశ్వభారతి విద్యా సంస్థ నవోదయ హైస్కూల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కరాటే మొండయ్యను విశ్వ భారతి విద్యా సంస్థల ౖచెర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, గజమాల వేసి సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ ఛాంపియన్, 10వ డాన్ వాసన్ చేతుల మీదుగా బెల్ట్‌ను ప్రదానం చేశారు. ఇటీవల సికింద్రబాద్‌లో జరిగిన కరాటే బెల్ట్ టెస్ట్ కార్యక్రమంలో గోదావరిఖనికి చెందిన మొండయ్య 7వ డాన్ నుంచి 8వ డాన్‌కు ప్రమోట్ అభినందనలు తెలిపారు. మొండయ్య 8వ డాన్‌గా ప్రమోట్ అవడం ఈ ప్రాంతానికి గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సి పల్ ప్రవీణ్ కుమార్, ఇన్‌ఛార్జి మధూకర్ తదితరులున్నారు.

# కలియుగ దైవం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బండ శంకర్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



కలియుగ దైవం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బండ శంకర్ అన్నారు. ఆదివారం ప్రభాత్ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతి ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి క్షీ రాభి షేకం కార్యక్రమం లో భాగంగా జగిత్యాల్ పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి బండ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై క్షీ రాభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బండ శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్స రాల రెండు నెలల 8రోజుల పాటు నిద్రహారాలు మాని తన శరీరం క్షి నించినప్పటికి సబ్బండ వర్గాలవారికి భారత రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం ను ఆద్నర్శ గా జగిత్యాల జిల్లా లో అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసినటువంటి విగ్రహాలకు ప్రతి ఆదివారం బహుజనులు అందరూ కలిసి ఇదే విధంగా కార్యక్రమం ను నిర్వహించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డిక్కీ జిల్లా అధ్యక్షులు నల్ల శ్యాం,చిత్తరి ప్రభాకర్,కోడిపల్లి సురేష్, రవి, రాజన్న, జవ్వాజి శంకర్, దాసరి లచ్చయ్య, వెంకటయ్య, సుంకే మహేష్, బొల్లం రమేష్, కన్నం అంజయ్య, కండల్లే లక్ష ్మణ్, ముద్దల్లా గంగాధర్, దాసుమల్ల కామలాకర్, సిరిగి సూరయ్య, చంద్రయ్య మరియు మోతె రాజు తో పాటు తదితరులు వున్నారు.

జగిత్యాల వార్త

# వనజీవి రామయ్య మరణం తీరని లోటు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పద్మ శ్రీ అవార్డు గ్రహీత కుమ్మరి సామజిక వర్గానికి చెందిన వనజీవి రామయ్య అకాల మరణం తీరని లోటని కుమ్మరి సంఘము జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ అన్నారు. ఆదివారం జగిత్యాల పట్టణం లో జిల్లా కుమ్మరి సంఘము ఆధ్వర్యంలో వనజీవి రామయ్యకు ఘనంగా నివాళులు అర్పించారు. కృష్ణ మాట్లాడుతూ రామయ్య మృతి ఈ దేశానికి, రాష్ట్రానికి తీరని లోతన్నారు.సుమారు కోటి మొక్కలకు పైగా రామయ్య దంపతులు నాటి ఈ సమాజానికి,దేశానికీ స్ఫూర్తి నిలిచారాని అన్నారు.. కేంద్రం ప్రభుత్వం ఆయనను గుర్తించి 2017 లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గారిచే పద్మశ్రీ అవార్డు పొందరని.. రాష్ట్ర ప్రభుత్వం ఆయనను గుర్తించి జయంతి, వర్ధంతి ని అధికారికంగా జరపాలని కొరతమన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వృత్తి విభాగం అధ్యక్షులు సిరికొండ మహిపాల్, జిల్లా కోశాధికారి రాజన్న, పట్టణ అధ్యక్షులు రమేష్, నరేష్, గంగాధర్, మొండయ్య, శేఖర్ పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

జగిత్యాల, బ్యూరో ప్రభాతవార్త:



ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడు కలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 14 న ఉదయం గం.09 00లకు ఆర్ డి ఓ ఆఫీస్ వద్ద అంబేడ్కర్ చౌరస్తా లో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల కండ్లపల్లి పెద్దచెరువు అక్యూడుక్ట బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వారి వెంట రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను రాజేందర్ మాజీ సర్పంచ్ చంద రాధకిషన్ ముద్దం రాజిరెడ్డి అధికారులు పాల్గొన్నారు

# నిత్యవసర సరుకులు అందించిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :




ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన మెండె చిన్న ముత్తన్న 32 గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఈనెల 6న మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి ముగ్గురు పిల్లలు ఉన్నారు. కూతురు 9 ఇద్దరు కొడుకులు (కవలలు) 4 ఉన్నారు. మూడు పదుల వయస్సు లోనే భర్త ఆకస్మిక మృతితో భార్య, పిల్లలు అనాధలుగా మారారు. భార్య లక్ష్మి కూడా ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతుంది. ప్రస్తుతం భార్య, పిల్లలు ఆపాన్నాహాస్తాం కోసం ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న మెట్ పల్లి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహక అధ్యక్షుడు పూల శ్రీనివాస్ ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ చేతులమీదుగా నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేశారు. జగ్గాసాగర్ గ్రామానికి చెందిన ఇల్లందుల శ్రీధర్ శ్రీలత కుమారిని జన్మదిన సందర్భంగా వారి సహకారంతో వర్ష కొండ గ్రామనికి చెందిన నిరుపేద నిరుపేద కుటుంబానికి ఎస్సై అనిల్ చేతుల మీదుగా ఈ నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. పిల్లలు చదువుల కోసం దాతలు ఎవరైనా ఉంటే అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ను సంపాదించాలని ఆయన కోరారు.

# దారి తప్పుతున్న బాల్యం

## ప్రశ్నార్థకంగా యువత భవిష్యత్తు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



విద్యార్థులు బాల్యంలో విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నతవిద్య అభ్యాసించి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాల్సిన యువత గంజాయికి అలవాటుపడి తమ బంగారు భవితను చేజేతుల నాశనం చేసుకుంటున్నారు. తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి ఎదిగి కుటుంబానికి మంచిపేరు తెస్తారని తల్లిదండ్రులు కలలు కంటుంటే యువత మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ధూమపానము, మద్యపానము, గంజాయి, ప్రేమ వ్యవహారాలు అంటూ గాడి తప్పుతున్న యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. గతంలో సిగరేట్లు, మద్యం సేవించడం ఫ్యాషన్గా ఫీల్ అయ్యేవారు. కానీ ఇప్పుడున్న వాటన్నింటిని అధిగమించి గంజాయికి అలవాటుపడి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారు. గంజాయి మత్తులో ఏం చేస్తున్నామో తెలియని పరిస్థితుల్లో ఇప్పుడు యువత ఉంది. గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలను నిర్మూలించాలని సంబంధిత శాఖల అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. కానీ గ్రామాల్లో మత్తుకు బానిసైన యువత ఎవరు చెప్పినా వినే రీతిలో లేరు వారి పంతాలు నెగ్గించుకునేందుకు ఎంతకైనా తెగిస్తున్నారు. పై చదువుల కోసం పల్లెలు వదిలి పట్టణాలకు వెళ్లిన యువత అక్కడి కొత్త స్నేహాలతో మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతోపాటు పరిధి గ్రామాల్లో యువత గ్రామ శివారు ప్రాంతాలు, మామిడితోటలు అనువైన స్థావరాలను ఎన్నుకొని గంజాయితో ఎంజాయ్ చేస్తున్నారు. గంజాయి మత్తులో ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ మితిమీరిన వేగంతో వెళ్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గంజాయి మత్తుకు అలవాటుపడిన యువత మత్తులో సైకోలుగా మారుతున్నారు. విద్యార్థులు సైతం సిగరేట్లతో పాటు గంజాయికి అలవాటుపడుతూ వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. సైకోలుగా మారుతున్న యువకులను చూచి తల్లిదండ్రులు కొడుకుల ప్రవర్తనను గమనించి ఏం చేయాలో తెలియక మనోవేదనకు గురవుతున్నారు. గంజాయిని సేవించి మత్తులో ఉన్న యువకులు వారు చేసే అల్లర్లు అంతా ఇంత కాదు. అధికారుల దృష్టి సారించి గంజాయి రవణాపై ఉక్కు పాదం మోపుతూ యువతకు అవగాహన కల్పిస్తున్న పొరుగు జిల్లాలు, రాష్ట్రాల నుంచి చాపకింద నీరులా గ్రామీణ ప్రాంతాలకు వచ్చి చేరుతుంది.

### ఆందోళనలో తల్లిదండ్రులు :

సాధారణంగానే యుక్త వయస్సు పిల్లలో ఆలోచనలు స్థిరంగా ఉండవు. వాళ్లకు ప్రతిది ఒక ప్రయోగమే అది మంచి చేస్తుందా? జీవితానికి చెడు తలపెడుతుండా? అన్న ఆలోచన చేయలేరు. మనిషి ప్రవర్తనను ఉగ్రంగా మార్చే గంజాయి మత్తు అన్ని వయస్సుల వారిని తన గుప్పెట్లోకి లాక్కుంటుంది. ఈ మాయదారి మత్తు చేతికి పాఠశాల, కళాశాల విద్యార్థులు సైతం చిక్కుతూ ఉండడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. తమ పిల్లల ప్రవర్తన తీరుతో ఆందోళన గురై ఎవరికి చెప్పుకోవాలి, ఏమి చేయాలో తెలియని స్థితిలో తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారు. బంగారు భవిష్యత్తు కోసం శ్రమించాల్సిన యువకులు తెలియని ఆనందం అంటూ గంజాయిని గుప్పు మనిపిస్తున్నారు.

### గంజాయి వాడకంలో టీనేజ్ పిల్లలే అధికం :

గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి వాడకంలో టీనేజ్ యువతనే అధికంగా బానిసలు అవుతున్నారు. ఉపాధినిమిత్తం ఇంటి పెద్ద పొరుగు దేశాలకు వలస వెళ్లడంతో ఇంట్లోని ఆర్థిక లావాదేవిలు అంతా యువత చేతిలోకి వెళ్లిపోతుంది. దీంతో ఇంటి అవసరాలతో పాటు తమ అవసరాలకు డబ్బులను వాడుకున్న నిరక్షరాసులైన తల్లిదండ్రులకు తెలిసిన రావడం లేదు. దీంతో యువత తమ చేతిలో డబ్బు ఉండడంతో వ్యసనాలకు బానిసై గంజాయి మత్తుకు అలవాటుపడుతున్నారు.

### నియంత్రణలో అధికారుల వైఫల్యం :

గంజాయి అక్రమ రవాణా నియంత్రణలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందింది. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన గంజాయి ఇప్పుడు పల్లెల్లో సైతం విచ్చలవిడిగా దొరుకుతుంది. గంజాయి రవాణా చేసే వారిని పట్టుకుని కేసులు బనాయిస్తూ, శిక్షలు విధించేలా చూస్తున్న పోలీస్ యంత్రాంగం పూర్తిగా రవాణాలను నిర్మూలించడంలో వైఫల్యం చెందుతుంది. మత్తు పదార్థాలు వాడకం వల్ల జరిగే అనర్థాల గురించి యువతలో అవగాహన కల్పిస్తూ, అవర్ ప్లేస్ ప్రోగ్రాం నిర్వహిస్తూ, పాఠశాల, కళాశాల స్థాయిలోనే విద్యార్థులకు గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పిస్తున్నారు. అయినా యువత గంజాయికి బానిసై ఆ మత్తులో తమ బాల్యాన్ని చేజేతుల నాశనం చేసుకుంటున్నారు. అధికార యంత్రం గంజాయి నిర్మూలలపై పూర్తి దృష్టి సారించి గ్రామీణ ప్రాంతాల్లోని యువతను గంజాయి ముత్తు నుంచి రక్షి ంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### గంజాయి అరికట్టేందుకు అన్ని విధాన చర్యలు

-ఎస్సై అనిల్ యాదవ్



ఇబ్రహీంపట్నం గంజాయిని అరికట్టేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని, అలాగే కళా బృందాలచే అవగా హన కార్యక్రమాలు గ్రామాలలో ఏర్పాటు చేస్తున్నా మన్నారు. పాఠశాల, కళాశాల స్థాయిలోని విద్యార్థులకు గంజాయి మహమ్మారికి అలవాటు పడితే ఏర్పడే పరిణామాలపై అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు 5 కేసుల్లో 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపించిన, గంజాయి రవాణా చేస్తున్న వారి వివరాలు లేదా గంజాయి సేవిస్తున్న వారి వివరాలు పోలీసులకు సమాచారం ఇవ్వలేని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం శుద్ధి

చందుర్తి ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బిజెపి చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి శుద్ధి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు, బిజెపి రాష్ట్ర పిలుపుమేరకు అంబేద్కర్ విగ్రహాలకు శుద్ధి నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ , మండల ప్రధాన కార్యదర్శులు మర్రి మల్లేశం పేరుక గంగరాజు జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్నాయకులు సుధాకర్, చిలుముల హనుమయ్య చారి, పత్తిపాక శ్రీనివాస్, లోకోజు సతీష్, తిరుపతి నాయక్ మోత్కుపల్లి రాజశేఖర్ బందెల వెంకటేష్, పెరుక రంజిత్, తోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# మెట్‌పల్లి వార్త



## వివి రావుపేట్ గల్ఫ్ సంఘం సేవలు అమోఘం

మల్లాపూర్ ప్రభాతవార్త:



గల్ఫ్ సంఘం ఆధ్వర్యంలో నేటి నుండి అందుబాటులోకి బాడీ ఫ్రీజర్ జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వెంపెల్లి వెంకట్రావుపేట్ గ్రామాలకు చెందిన వివి రావుపేట్ గల్ఫ్ సంఘసభ్యులు, గల్ఫ్ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలతో ఆదివారం స్థానిక పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. రెండు గ్రామాలకు సేవ చేయడానికి ఈ వి. వి. రావుపేట్ గల్ఫ్ సంఘం ఏర్పడిందని, గల్ఫ్ కార్మికుల కుటుంబాలకి ప్రమాదవశాత్తు ఏదైనా జరుగుతే కన్నవారి కుటుంబ సభ్యుల కడచారి చూపు చూసుకోవాలనీ గల్ఫ్ కార్మికుల అందరినిర్ణయం ప్రకారం డెడ్ బాడీ ఫ్రీజర్ ను గల్ఫ్ వి. వి. రావుపేట్ సంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు నేటి నుండి బాడీ ఫ్రీజర్ అందుబాటులో ఉంటుందని గల్ఫ్ సంఘ నాయకులు ఈ మీటింగ్ నందు నిర్ణయం తీసుకోన్నారు. అలాగే గతంలో కూడాగల్ఫ్ కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎంతోమందికి సహాయం చేశామని, మున్ముందు మరిన్ని సేవ కార్యక్రమలు, సహాయాలు చేయడానికి ముందుకు పోవాలని నిర్ణయించుకున్నారు సంఘం నిర్మాణంకి, బాడీ ఫ్రిజర్కి సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గల్ఫ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు, నాయకులు. గల్ఫ్ సన్ఘ అధ్యక్షులు పెనుకుల అశోక్. నిర్వాహకులు. నలిమెల్. ప్రసాద్. అరెల్లి మహేష్. త్డీ.నారాయణ గౌడ్. పోతు. రఘు. గుగ్లావత్ శ్రీకాంత్. సీను. మాచర్ల రఘుపతి.. శ్రీమాన్. రవీందర్ చారి. రోడ్డు. రాజశేఖర్. వేల్పుల రాజేందర్. కండేలా వేంకట, ఆకుల సతీష్. విశాల్, శ్రీనివాస్. మల్లేష నరేందర్ తిరుపతి, బాపు అన్నపు వెంకటేష్. మల్లేష్ సాదీ, అది రెడ్డి. హబ్బీ. భూమేశ్వం చంద్రయ్య, రహేమ్. మేడపట్ల రాజేష్. మెండే ప్రవీణ్. పెనుకుల నరేష్. దబడి రవి వేల్పుల మహేష్. సంద స్వామి. నాయకులు బిట్ల నరేష్. కొడిమ్యాల రవి. మచర్ల దశ రెడ్డి. రాజేందర్. మీనుగు చందు. బైన ప్రశాంత్, నూనె వంశీ, వేముల నరేష్, శేఖర్. కోమల. మానస. సుజాత. సుమ. తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ దుదిల్ల పాదరావుకు ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 26వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్. అనంతరం వారు మాట్లాడుతూ వారు చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, వెంకట గిరి, యండి జఫర్, బైండ్ల శ్రీకాంత్, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు... బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో....మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావుకు ఘన నివాళులు అర్పిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 26 వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షలు మరియు రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ మహనీయునికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మంథని నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ కార్యదర్శి కంబ సురేష్ మరియు అవుట్ల లక్ష్మణ్ సాగర్ సత్యనారాయణ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా గరుడ సేవ మహోత్సవం

### పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

*గంభీరావుపేట, ప్రభాతవార్త*





:గోవిందా నామస్మరణ మార్మోగింది. గంభరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి గరుడసేవ మహోత్సవం ఆదివారం కన్నుల పండువగా సాగింది. శ్రీరామనవమితో మొదలుకొని తొమ్మిది రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయం నుండి బయలుదేరిన శ్రీ సీతారామచంద్ర స్వామిని గరుడ సేవపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల 8వ రోజు స్వామివారి గరుడసేవ మహోత్సవం జరగగా మరుసటి తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం జరగనుంది. గరుడ సేవ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళహారతులతో పాటు కట్న కానుకలు సమర్పించారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొని భక్తులకు గ్రామంలోని వివిధ స్వచ్ఛంద సంఘాలు నీటి సౌకర్యంతో పాటు మజ్జిగ ప్యాకెట్లు మరియు మజ్జిగ అందజేశారు. గరుడ సేవ మహోత్సవంలో పోతరాజుల నృత్యాలు డప్పు చప్పులు పలువురి ఆకట్టుకున్నాయి. స్వామివారి గరుడ సేవ బ్రహ్మోత్సవాల లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని గ్రామంలో పలు దుకాణాలు వెలిసి జాతర సందడి నెలకొని ఉంది.

# సంకీర్తన సంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరి

### శ్రీ విజయ శంకర స్వామీజీ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

సంకీర్తన సంప్రదాయాన్ని సనాతన ధర్మానికి ఊపిరిని శ్రీ విజయ శంకర స్వామీజీ అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా లో కాకతీయుల కాలం నాటి శ్రీ లక్ష్మీ ృ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఖిఅన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామి గారు సందర్శించారు.ఆలయ అధికారులు విజయశంకర స్వామి వారికి గౌరవ స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 7 వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరగనున్న హైందవ భక్తి కళా సమ్మేళనం ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చి ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా కన్వీనర్ మోర శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కోడం రవి, రంగనాయకుల సంతోష బాబు, హిందూస్ ఫర్ ప్లూరాలిటీ, అధికార ప్రతినిధి ఖదిజ్ఞాసి మల్లికావళభ, ప్రముఖ వైద్య నిపుణులు సుర సుర రాధ కృష్ణ, వికాస తరంగిణి భక్త బృందం సభ్యులు పెద్ది శ్రీనివాస్ పత్తిపాక శ్రీనివాస్,రాపెల్లి రాజేందర్,



లవంతిక ,రాజ్య లక్ష్మి ృ గురుకులాశ్రమ హనుమాన్ భక్తులు వోడ్నాల సత్యం,ఏనుగుల శ్రీనివాస్,కల్లిపెల్లి భాస్కర్ భజరంగ్ దళ్ కార్యకర్తలు గౌతమ్, శివాజీ , స్వాధ్యాయ భక్త బృందం సభ్యులు బైరి మల్లేశం , సుమతి ,బీజేపీ నాయకులు గుడ్ల విష్ణు,మోర శ్రీహరి, ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు రాపెల్లి ముకుందం తదితర భక్తులు వివిధ దేవాలయ భజన బృందాల సభ్యులు పాల్గొన్నారు.

## దుదిల్ల శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభాపతి దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రములో నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ముందుగా శ్రీపాద రావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒగ్గు రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లెపు రజనీకాంత్,మండల యువజన నాయకుడు మామిడి రాజు, ఒగ్గు మధు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధగోని తిరుపతి గౌడ్, లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 2005 ఎస్ఎస్ సి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 ఏళ్ల అనంతరం ఒకే పాఠశాలలో చదివిన విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. అప్పట్లో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. విద్యానందించిన గురువులను ఘనంగా సన్మానించారు.

## పిజి కళాశాలలో వర్క్‌షాప్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

గోదావరిఖనిలోని యూనివర్సిటీ పిజి కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సమాజాభివృద్ధికై సమగ్ర విధానాలు, పథకాలు అనే అంశంపై ఆదివారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రమాకాంత్ హాజరై ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ వర్క్ షాప్‌లో విద్యార్థినీ, విద్యార్థులు ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రమాకాంత్, డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ రవి, అజయ్ కుమార్, యాదయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.ప్రసాద్, ఎంబిఎ, ఎంకామ్, ఎంఎస్‌సి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.







## మొబైల్ షాప్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



సిరిసిల్ల పట్టణ మొబైల్ షాప్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక వస్త్ర వ్యాపార సంఘ భవనంలో మొబైల్ షాప్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్ష కార్యవర్గ ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా ఎస్ జీవన్,ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శిగా రాపెల్లి రవి, కోశాధికారిగా దూస రాజు, కార్యదర్శిగా బూర నరేష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంఏ జిషన్, ప్రచార కార్యదర్శిగా తడగొండ వేణు,మామిడాల సూరజ్ లు ఎన్నికయ్యారు . అసోసియేషన్ ప్రధాన సలహాదారుగా రచ్చ మధు, గౌరవ సలహాదారుగా టి విజయ్, కుమార్ లను నూతన పాలకవర్గం ఎన్నుకున్నారు . సిరిసిల్ల మొబైల్ షాప్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించి,అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎస్ జీవన్ మాట్లాడుతూ సిరిసిల్ల మొబైల్ షాప్ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు .

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

పట్టణంలోని గాంధీనగర్ 17 వార్డు లబ్ధిదారులకు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ ఆదివారం అందజేశారు. బూర శివప్రసాద్ 25,000, కామారపు జయ రూ.15,000/ ల బోగ వెంకటేశ్వర్లు రూ.9,000,పులి మణికంఠ రూ.9,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ వట్టిమళ్ళ భాస్కర్, గడ్డం రఘు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శ

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

మండలములోని వల్లంపట్ల గ్రామంలో తడ్క పెల్లి కొమురవ్వ గత కొద్ది రోజుల క్రితం ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబ సభ్యులను బిటిర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి ఆదివారం పరామర్శించారు.చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం 50 కేజీల బియ్యం అందించారు.ఈ కార్యక్రమం లో బోయిని రంజిత్, కట్ట నర్సింహా రెడ్డి,కర్ల లచ్చయ్య, సందేవేణి శేఖర్, కర్ల అరుణ్,ఎరవెల్లి మల్లయ్య, ఎరవెల్లి కోమురయ్య, లకపాక నర్సయ్య, ఎరవెల్లి లచ్చయ్య, రడం భూపతి, మంద రాజేందర్, బోల్లం శ్రీనివాస్, ఎరవెల్లి బాబు, పండుగు బాబు, ఎరవెల్లి అంజి, నల్గొండ ప్రశాంత్, మారుపాక వంశీ, కొండి కొప్పుల రాజుకూమార్ , పాత సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట ఎస్సైగా ప్రేమానందం

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

:గంభీరావుపేట ఎస్సైగా ఎస్ ప్రేమానందం ఆదివారం చార్జి తీసుక ున్నారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన శ్రీక ాంత్ గ్రూప్ వన్ పోస్ట్ కు సెలెక్ట్ అయి వెళ్లగా, అతని స్థానంలో వేము లవాడ ఎస్సైగా విధు లు నిర్వహిస్తున్న ప్రే మా నందం ఇక్కడి ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్నారు.



# కేటీఆర్ అహంకార మాటలు మానుకో

### ప్రజాపాలన చూసి ఓర్వలేక బురుదజల్లే ప్రయత్నం

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అహంకార పూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారంజిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ సన్నాహక సమావేశాల పేరుతో కాంగ్రెస్ పార్టీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, పిసిసి అధ్యక్షుడి పై అహంకారంగా మాట్లాడుతున్న కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు.ఏఐసిసి అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే ను ఓటు ద్వారా ఎన్నుకున్నామని, పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించుకున్నామని తెలిపారు. బిఆర్ఎస్ లో అధ్యక్షుడు, కార్యని ర్వాహక అధ్యక్షుడు తండ్రి కొడుకులే అన్నారు. మీడియా సమావేశంలో ఒకవైపు కొప్పుల ఈశ్వర్ ఇంకొక వైపు గంగుల కమలాకర్ కూర్చున్నారని వారిలో ఒక్కరికైనా అధ్యక్ష లేదా కార్యనిర్వాక అధ్యక్ష పదవి ఇవ్వచ్చు కదా అని ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ కు చిన్న పగులు మాత్రమే వచ్చిందని సమర్థించుకోవడానికి సిగ్గనిపిస్తాలేదా అని అన్నారు.అది ఏ విధంగా క్రుంగింది ఎన్ని పిల్లర్లు పగిలినయో ప్రజలందరికీ తెలుసన్నారు.మూసి రివర్ ను పదకొండు వందల కోట్లతో శుద్ధి చేయొచ్చని అనడం విడ్డూరంగా ఉందన్నారు.కేటీఆర్ అహంకార మాటలు మానుకోకపోతే బుద్ది చెప్పే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్,దన్న సింగ్,రవీందర్ గౌడ్,కుర్ర పోచయ్య, తమ్మిడి ఎజ్రా,మాసుం ఖాన్,మహమ్మద్ భారీ,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## రైతులు ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలో వరిధాన్యం పండించిన రైతులు ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ మావురవు భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం వీణవంక మండలంలోని గంగారం, ఎలబాక గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, దీనికి ముఖ్య అతిథిగా విండో చైర్మన్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించి మోసపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈఓ ప్రకాష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నల్లగోని సతీష్, మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, రైతు సంఘం నేత తిరుపతి రెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

-- సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ....

వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన నల్లగోని శ్రీనివాస్ గత కొద్ది నెలల క్రితం అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం కై ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఇటీవల మంజూరీ కాగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి బాధితునికి అందజేశారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995 - 96 వ సంవత్సరంలో 10 వ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అదే పాఠశాలలో ఆదివారం ఘనంగా జరిగింది. విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఆనాటి తీపి జ్ఞాపకాలను, గురువులు నేర్పిన క్రమ శిక్షణను గుర్తుకు తెచ్చుకొని, తోటి విద్యార్థులతో పంచుకొన్నారు. ఆనాడు గురువులు విజ్ఞానాన్ని పంచడముతో ప్రయోజకులుగా తయ్యారయామన్నారు. గురువులకు పాదాభివందనాలు చేశారు. 30 సంవత్సరాల తర్వాత ఒక్క దగ్గర కలుసుకొని, తమ యోగక్షేమాలు తెలుసుకొని ఆత్మీయత పంచుకోవడంతో ఆనందానికి హద్దులు లేకుండా పోయాయని విద్యార్థులు తెలిపారు. అంతే కాకుండా సంస్కృత కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు మదన్ మోహన్ రావు, రాజిరెడ్డి, రాంకుమార్, సుధాకర్, కాశి విశ్వనాథ్, వెంకటేశ్వర్లు, శాంత కుమార్ సింగ్ తో పాటు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## అపర భద్రాద్రిలో నేడే (పెద్ద రథం)చంద్ర రథోత్సవం

### -- ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ కమిటి చైర్మన్ ఇంగిలే రామారావు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి 11 గంటలకు చంద్ర రథోత్సవం (పెద్ద రథం) పైకి స్వామివారిని తీసుకొని వచ్చి సోమవారం సాయంత్రం సుమారు 4 గంటలకు ఊరేగింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటి భక్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం ఆలయంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటి చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్, చిరంజీవి, రామ్ రెడ్డి, రాజేందర్, నారాయణ రెడ్డి, నాగరాజు, రాజు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మాభూమి రథయాత్ర ను జయప్రదం చేయండి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఈనెల 14వ తేది నుండి ఆదిలాబాద్ నుండి ప్రారంభించే రథయాత్రని జయప్రదం చేయాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మంద రాజు అన్నారు. రథయాత్ర విజయవంతం కోసం ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు తరలి వెళ్లాలని ఆయన కోరారు. రథయాత్ర సమాజంలోని బిసి, ఎస్సీ, ఎస్టీలను చైతన్యవంతం చేస్తుందని అన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

## జమ్మికుంట గాంధీ చౌక్ లో చలివేంద్ర ప్రారంభం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఎండాకాలం ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆదివారం జమ్మికుంట పట్టణంలోని జమ్మికుంట నిత్య యోగ సాధన సెంటర్ వారి ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభించారు. జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యోగా గురూజీ మచ్చగిరి నరహరి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, నిత్య యోగ సాధకులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రుద్రాభిషేక మహోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, యువ నాయకుడు శ్రీనుబాబు

గోదావరిఖని, ప్రభాతవార్త:

జనగామలోని శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి రుద్రాభిషేక మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ యువ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరై ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రుద్రాభిషేకం మహోత్సవంలో పాల్గొన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, స్వామివారి దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలీ ఠాకూర్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.



## గోదావరిఖనిలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతిని గోదావరిఖని బస్టాండ్ ఎదురుగా గల విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో అపూర్వ ముద్ర వేసిన మహనీయుడు!! శ్రీపాద రావు అని, అజాతశత్రువు, అందరి వాడని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితమిచ్చిన సువరిచిత నాయకుడని అన్నారు. ఆయన ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు బొంతల రాజేష్, టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, నాయకులు బొంద్దం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన పార్టీ కాంగ్రెస్

### అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న పార్టీ బిజెపి

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

### బైక్ ర్యాలీలో పాల్గొన్న కేంద్ర మంత్రి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

అణగారిన వర్గాల్లో వెలుగులు నింపడంతోపాటు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఫరిఢవిల్లేలా రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ దేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీలు చెల్లించాలంటూ అంబేద్కర్ సతీమణికి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దేనని విమర్శించారు. ఆదివారం కరీంనగర్ లోఅంబేద్కర్ చిత్రపటాలు, కాషాయ జెండాలతో కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ కోర్టు చౌరస్తా వద్దకు బీజేపీ నాయకులతో కలిసి చేరుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంచి నీళ్లతో శుద్ధి చేశారు. జై భీమ్... జై బీజేపీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు.దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఆన్నారు. అందులో భాగంగా అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేయడమే అంబేద్కర్ గొప్ప చరిత్రను భావితరాలకు తెలియజేయడమే అని తెలిపారు.మనలోని అజ్ఞానాన్ని పారదోలి వెలుగులు నింపుకునేలా చేయడమే,ఆయన ఆశయాలను కొనసాగించడమే అని ఆన్నారు.అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.అంటరానితనాన్ని పాతాళానికి తొక్కి కుల రక్కసిని కూకటివేళ్లతో పెకలించేందుకు తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మేధావి అని తెలిపారు.భారత ప్రజాస్వామ్యానికి దిక్సూచి ఆన్నారు. అణగారినవర్గాల ఆత్మగౌరవ పతాకం అంబేద్కర్,అతిపేద దళిత కుటుంబంలో పుట్టి తిండి కోసం అనేక తిప్పలు పడ్డ వ్యక్తి,ఎంత ఆకలి



వేసినా ఒక్క పూటే భోజనం తింటూ చదువుకున్న మహనీయుడు అని తెలిపారు.స్కూల్లో చదవనీయకుండా వెలివేసినా చదువును ఆపలేదన్నారు. ఉన్నత చదువు కోసం 10 ఏళ్ల జీవితాన్నే బరోడా మహారాజు దగ్గర ఫణంగా



పెట్టిన గొప్ప నాయకుడన్నారు.శ్యామాప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఆలోచనా విధానాన్ని బలపర్చిన వ్యక్తి అంబేద్కర్ అని చెప్పారు. దేశ విభజనను, జమ్మూకాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని వ్యతిరేకిం చారన్నారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు బీజేపీ తూ.చ తప్పకుండా క్రుషి చేస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే అని గుర్తు చేశారు.భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేసిందన్నారు. దళితుడైన రామ్ నాథ్ కోవింద్, ఆదివాసీ ముర్మకు రాష్ట్రపతి పదవితో గౌరవించిందన్నారు.12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు కేబినెట్ లో చోటు కల్పించిందన్నారు. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధత కల్పించిందన్నారు.ఏటా 1.25 లక్షల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తోందన్నారు.బీజేపీ క్రుషితోనే అంబేద్కర్ కు భారతరత్న అవార్డుతో గౌరవమిచ్చిందన్నారు. అంబేద్కర్ స్మారక స్టాంపు, బిల్లుల విడుదల చేస్తామన్నారు. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం, సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో విగ్రహాల ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదే ఆన్నారు. 2023లో నారీ శక్తి వందన్ బిల్లు (33 శాతం) రిజర్వేషన్లు) ప్రవేశపెట్టడం, ఆర్టికల్ 370 రద్దు చేయడం బీజేపీ ఘనతే ఆన్నారు.కానీ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానించిందన్నారు. 1951లో హిందూకోడ్ బిల్లు, సామాజిక న్యాయ



సాధికారత అంశాలపై అంబేద్కర్ అభిప్రాయాలను నెహ్రూ వ్యతిరేకిస్తే మనస్తాపానికి గురై న్యాయ శాఖ మంత్రి పదవికి అంబేద్కర్ రాజీనామా చేశారన్నారు. ఆ తరువాత 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసి, 1954 ఉప ఎన్నికల్లో స్వయంగా అభ్యర్థిని నిలబెట్టి అంబేద్కర్ ను ఓడించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ దే ఆన్నారు. అంతేగాకుండా అంబేద్కర్‌ను చరిత్రను తగ్గించే కుట్ర చేసిందన్నారు. భారతరత్న ఇవ్వకుండా అవమానించిందన్నారు.అంబేద్కర్‌ను ఓడించినోళ్లకు పద్మభూషణ్ ఇచ్చిందన్నారు.ఆఖరికి అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలిస్తే,విమాన చార్జీలను చెల్లించాల్సిందిగా అంబేద్కర్ భార్యకు రశీదు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దే అని విమర్శించారు..

# పార్లమెంటులో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ నాయకుల దీక్ష

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42!! రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బిసి ఆజాది వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు బీసీ ఆజాది రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష శంకరపట్నంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి టీయూడబ్ల్యూజే ఐజేయు మండల అధ్యక్షుడు జక్కోజు రమేష్ సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా గట్టు తిరుపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటులో బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్లో బీసీల రిజర్వేషన్ ఆమోదించి ఎంతవరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలుకమరి శ్రీనివాస్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి జినుకల లక్ష్మన్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్ మాజీ సర్పంచ్ రహీముద్దీన్ టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) మండల ఉపాధ్యక్షుడు బుర్ర సత్యనారాయణ టి యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా కార్యవర్గ సభ్యుడు గాజుల స్వామి సుధీర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## సామాన్యులకు అందుబాటులో కైనెటిక్ గ్రీన్ ఈ వెహికల్స్

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

సామాన్యులకు, చిరు వ్యాపారులకు అందుబాటులో ఉండేలా ఈ కైనెటిక్ గ్రీన్ కంపెనీ ఎలక్ట్రిక్ వెహికల్స్ ని మార్కెట్లోకి తీసుకొచ్చిందని కంపెనీ సీఈఓ సంజయ్ బజాజ్ తెలిపారు. అలుగునూర్లో కైనెటిక్ గ్రీన్ ఈ బైక్ షో రూమ్ ని ఆయన ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన





మాట్లాడుతూ రైతులకు గ్రామాల్లో తిరిగే చిరు వ్యాపారులకు అందుబాటులో ఉండేలా తక్కువ ధరకు ఎక్కువ కిలోమీటర్లు వెళ్లేలా తమ కనెటిక్స్ లునాలు, స్కూటీలు మార్కెట్లోకి తీసుకొచ్చినట్లు చెప్పారు .ఒక్కసారి ఫుల్ ఛార్జింగ్ చేస్తే 125 కిలోమీటర్ల వరకు తమ ఈ బైక్ వెళ్తుందని. తమ కంపెనీలో ప్రవేశపెట్టిన లూనా ను మూడేళ్ల తర్వాత తిరిగి తీసుకొచ్చి సగం ధర డబ్బులు వాపస్ ఇవ్వబడుతుందని అన్నారు. అంత నమ్మకంతో తమ వాహనాలు మార్కెట్లోకి తీసుకొచినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా ఎప్పుడైనా వచ్చి వాహనాలను టెస్ట్ రైడ్ చేసి తీసుకోవచ్చని సూచించారు. కైనెటిక్ గ్రీన్ కంపెనీ ద్వారా నాణ్యత, మన్నిక, పనితీరులో పూర్తి భరోసా వాహనదారునికి ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రామ్ బజాజ్, రాహుల్ బజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశం లో పౌల్ట్రీ కోళ్ల కాల్చివేతతో శ్వాసకోశ ఇబ్బందులు

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి గ్రామం లోని పాంబండ సమీపంలో గల ఓ పౌల్ట్రీ ఫారం లో అనారోగ్యం తో మరణించిన కోళ్ల కళేబరాలను యథేచ్చగా శనివారం రోజున బహిరంగ ప్రదేశం లో కాల్చివేయడంతో ఆ దుర్వాసన ప్రదేశం అంతా వ్యాపించడం తో కొన్ని గంటల పాటు శ్వాస తీసుకోవడం లో



ఇబ్బందులు తలెత్తినట్లు ప్రజలు, రైతులు, వాహన దారులు అంటున్నారు. పౌల్ట్రీ యాజమాన్యం నిబంధనలు మేరకు నిర్వహించడం లేదని, కనీస నిబంధనలు పాటించడం లేదని తనిఖీ చేయవల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని, కనీసం పంచాయతీ కార్యదర్శులు సైతం దృష్టి సారించడం లేదని అంటున్నారు. ఇలా అనారోగ్యం బారిన పడి మరణించిన కోళ్ల ను బహిరంగ ప్రదేశం లో కాల్చివేతపై వెంటనే పౌల్ట్రీ యాజమాన్యం పై చట్ట పర చర్యలు తీసుకోవాలని లేనిచో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని సమీప ప్రాంత ప్రజలు, రైతులు హెచ్చరిస్తున్నారు. బర్డ్ ఫ్లు తో మరణించిన కోళ్లను కాల్చివేసినట్లు సమీప ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన కోళ్లను సైతం బయట వేయడం వలన వాటిని తినటానికి కుక్కల గుంపుల వలన ప్రమాదం కూడా పొంచి ఉన్నదని, పశువులపై కుక్కలు దాడులు చేస్తున్నాయని అంటున్నారు.

# శివోహం.. అంత శివోహం..

**ఆలయ పున: నిర్మాణానికి భూమిపూజ..**

**వెల్లువెత్తిన విరాళాలు..**

**భక్తులు ముందుకు రండి..**

**బాధ్యత నాది.. ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ..**

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

ఆ పురాతన గ్రామం.. ముక్కోటి దేవాలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్నది. నాడు పల్లవరాజులు, కాకతీయుల కాలంలో 1285 సంవత్సరంలో నిర్మించబడ్డ మహాదేవ శివాలయం పూర్తిగా రాతి కట్టడాలతో సుమారు 800 సంవత్సరాలుగా ఎనిమిది తరాల భక్తకోటికి దర్శనమిచ్చిన మహాశివుని దేవాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని, కూలిపోతున్న తరుణంలో గ్రామ ప్రధాన పూజరి ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు బస్మాంగి శంకరయ్యల ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, మహాదేవుని ఆలయ నిర్మాణానికి తమిళనాడు రాష్ట్రంలోని స్థపతులను (శిల్పులను) తీసుకువచ్చి, నాటి కాలంలో నిర్మించిన కొలతల ప్రకారంగానే అదే రాతి కట్టడాన్ని నిర్మించడానికి ఆదివారం బ్రాహ్మణుల సమక్షంలో గ్రామ పెద్దలు శాస్త్రోక్తతంగా పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన పవిత్ర పుణ్యకార్యం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండంల చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీలో జరిగింది. ఈ గ్రామంలో వందలాది సంవత్సరాలుగా శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయం, శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం, శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయం, శ్రీ కనకదుర్గ ఆలయం, శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి ఆలయంతో పాటు పలు ఆలయాలు గ్రామాలలో నిత్యపూజలు అందుకుంటున్నాయి. గత రెండు సంవత్సరాలుగా శివాలయం నిర్మాణం కోసం గ్రామంలో పుట్టిపెరిగి బయటి ప్రదేశాలలో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ, సమాజంలో ఉన్నతంగా జీవిస్తున్న గ్రామ పౌరులు అనేక మంది స్వచ్ఛందంగా ముందుకు రావడం గ్రామంలోని ప్రజాప్రతినిధులు, శివభక్తుల సహాకారంతో గత కొంత కాలంగా చేస్తున్న సమిష్టి కృషి ఎట్టకేలకు కార్యరూపం దాల్చింది. ఈ ఆలయ పున: నిర్మాణం పూర్తిగా రాతితో గర్భాలయం, అంతరాలయం నిర్మించడం జరుగుతందని, శిఖరం(గోపరం) లైట్ వెయిట్ ఇటుకతో శిల్పులు తీర్చిదిద్దుతారని, ఆలయ ముందు భాగం మహా మంటపం ఆర్‌సిసితో నిర్మించడం జరుగుతుందని గ్రామ ప్రధాన పూజరి ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ వెల్లడించారు. ఆలయ ధ్వజస్థభం, నవగ్రహారాదన మంటపం పూర్తిగా రాతితోనే నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ ఆలయ నిర్మాణం చెల్పూర్ గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాలు, పట్టణాల దాతల సహాకారంతో నిర్మితమవుతుందని కృష్ణమూర్తి శర్మ వెల్లడించారు. ఆలయ నిర్మాణానికి చెల్పూర్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలో ఆలయ పేరున బ్యాంకు అకౌంట్ తీయడం జరిగిందని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇచ్చే దాతలు ఎస్‌బిఐ చెల్పూర్ ఖాతా నెంబర్ 39529769397, నెంబర్, ఎఫ్.ఎస్.సి.ఐ ఎస్‌బిఐఎన్0021544, నెంబర్‌కు భక్తులకు తోచినంత ముందుకు వచ్చి బ్యాంకు ఖాతాలో జమచేసి ఆ రషీదు చూపించి, ఆలయం నుండి దేవుడి నిర్మాణ కమిటీ రషీదు పొందవచ్చని కృష్ణమూర్తి శర్మ వెల్లడించారు. గ్రామంలోని సబ్బండ వర్గాల పెద్దలతో ప్రత్యేకంగా నిర్వహించిన ఆలయ నిర్మాణ కమిటీ సమావేశంలో దాతలు ముందుకు వచ్చి, కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న మహాదేవుని శివాలయానికి ఒక్కసారిగా భక్తులు ఒక్కొక్కరు లక్ష రూపాయలకు తగ్గకుండా అప్పటికప్పుడు సమావేశంలో పాతిక లక్షల రూపాయల విరాళాలు వెల్లువెత్తాయి. మరికొంత మంది భక్తులు అప్పటికప్పుడే వారు ప్రకటించిన మొత్తాన్ని ఆలయ కమిటీకి అందజేసి రషీదులు పొందారు. ఈ మహాదేవ శివాలయం పూర్వం వేములవాడ శ్రీ

రాజరాజేశ్వర దేవస్థానం, ఆబాది జమ్మికుంటలోని మహాలింగేశ్వర స్వామి ఆలయం, మర్రిపల్లి గూడెంలోని శివాలయం ఆనాడు ఒకే బ్రహ్మముహార్తన భూమిపూజలు నిర్వహించి, ఒకే సుముర్తంలో శివాలింగాల ప్రతిష్టణ గావించనట్లు ఆలయంలో రాతిపై లిఖించిన శాస్త్రల వల్ల రుజువుచున్నది. గ్రామంలోని దాతల సహాకారానికి ఉపొంగిపోయిన బ్రాహ్మణులు భక్తులు ఇచ్చే ప్రతి రూపాయికి బాధ్యతగా వ్యవహరించి, ఆలయాన్ని సంవత్సర కాలంలో పూర్తి చేస్తామని అందరు సంపూర్ణ సహాకారం అందించాలని, భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకువచ్చి, పురాతన శివాలయ పున: నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఉదయమర్రి

కృష్ణమూర్తి శర్మ దాతలకు విజ్ఞప్తి చేసారు. దాతలు నగదు రూపేన, నిర్మాణానికి అవసరమయ్యే వస్తురూపేన స్వచ్ఛందంగా ఇవ్వవచ్చని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు బాస్మాంగి సాత్విక్ శర్మ, కొండాల్ శర్మ, కృష్ణమూర్తి శర్మ, కాల్వ జనార్ధన్ రెడ్డి, కాల్వ రాంరెడ్డి, మాజీ సర్పంచులు పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నేరేళ్ల మహేందర్, కొడిగూటి ప్రవీణ్, డాక్టర్ పంజాల రాజన్న, కాల్వ పాపిరెడ్డి, పంజాల వెంకటయ్య, మాజీ ఎంపిటిసి పంజాల సదానందం, మాజీ ఉప సర్పంచ్ మ్యాడద విద్యాసాగర్ రెడ్డి, ఆకినపల్లి వెంకటేశ్వర్లు, ఆకినపల్లి శ్రీనివాస్, పంజాల కృష్ణమూర్తి, పంజాల దుర్గయ్య, గూడెల్లి రాములు, వంతడుపుల బాబు, గూడెల్లి బాబు, మండల సాయిబాబా, కంది శ్రీధర్ రెడ్డి, చింతల సాంబయ్య, పేనాల మొండయ్య, గద్దెల శ్రీధర్‌లతో పాటు వందలాది మంది గ్రామస్తులు శివాలయం భూమిపూజలో పాల్గొన్నారు.





# ఘనంగా ఆల్ఫోర్స్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ లో ఆదివారం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు ప్రాథమిక విద్య నుండి ప్రోత్సాహకరమైన వాతావరణంలో విద్యను అందిస్తే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. విద్యార్థులను వివిధ పోటీలకు ఎంపిక చేసి వారిలో దాగిన ప్రతిభను వెలికి తీసి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతగానో ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యత విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందని, విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటి పరీక్షలలో అగ్రగామిగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నాటికలు, నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

మాజీ స్పీకర్, స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు ఆదివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీపాదరావు చేసిన సేవలను పలువురు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, పుల్ల రాధ, కొలిపాక శంకర్, నరెడ్ల వినోద్ రెడ్డి, మిడిదొడ్డి రాజు, ఎండి. ఇమ్రాన్, ఎండి. అఫ్సర్, గోపాల్ రావు, కుమార స్వామి, ఉప్పు శ్రీనివాస్, ఉమాపతి రావు, కడారి తిరుమల, ఎర్ర కుమార్, గడ్డం రాఘవేంద్ర, గంటా కిరణ్ రెడ్డి, నర్సింగ్, మేకల రాజు కుమార్, మండ సాయి, ఉడుత ప్రణయ్, ఎండి. రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద వార్త



# నేషనల్ పోలిస్ మీట్‌కు ఎంపికైన జమ్మికుంట వాసి.. ఆకుల స్వప్న

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

వ్యవసాయ కుటుంబలో పుట్టి పెరగి సర్కారు బళ్లలో ఉన్నత చదువులు చదివి, చిన్ననాటి నుండి మక్కువ మరింత రాణించి, పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సంపాదించిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన ఆకుల స్వప్న క్రీడారంగలో అంచలంచెలుగా ఎదుగుతూ, పోలీస్ శాఖకే వన్నె తెచ్చింది. కేరళ రాష్ట్రంలోని కొచ్చి పట్టణంలో ఈ నెల 15న జరుగుతున్న ఆల్ ఇండియా పోలీస్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌కు తెలంగాణ రాష్ట్రం తరుపున ఆకుల స్వప్న క్రిడ బృందంతో పాల్గొంటున్నది. ప్రస్తుతం స్వప్న కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మహిళా పోలీస్ కమీషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నది. నాటి నుండి నేటి వరకు స్వప్న పోలీస్‌శాఖ రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న జోనల్ స్థాయి, డిస్ట్రిక్, ఇంటర్ డిస్ట్రిక్ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలలో ఆమె పాల్గొంటున్నది. జమ్మికుంట పట్టణంలో మోత్కులగూడెంకు చెందిన స్వప్న ఎంపిక పట్ల హుజురాబాధ్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, జమ్మికుంట సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, పొనగంటి రామూర్తిలతో పాటు పలువురు మాజీ వార్డు కౌన్సిలర్లు, మోత్కులగూడెం వాసులు స్వప్న ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**-- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు**

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో ఆయన మాట్లాడుతూ కోతలు ప్రారంభించి 15 రోజులు కావస్తున్న ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన రైతులు వ్యవసాయ మార్కెట్ కు తీసుకువస్తే ఇక్కడ కనీస మౌళిక వసతులు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని పండించిన పంట ఊర్లలో స్థలాలు లేకపోవడం వలన దళారులు కొనుగోలు చేయడం వలన రైతులు నష్టపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ప్రతి కొనుగోలు సెంటర్లలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన త్రాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడే అవకాశాలు ఉంటాయి కనుక ముందు జాగ్రత్తగా రైతులకు తార్ పిన్ పరదాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సన్న వడ్లకు, దొడ్డు వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు



# చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎమ్మెల్యేచివరి ఆయకట్టు కాల్వ శ్రీరాంపూర్ మండలంలో నీరు లేక గుంట ఎండకుండా సాగునీరు అందించి మాట నిలబెట్టుకున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు అన్నారు ఆదివారం మండల కేంద్రంతో పాటు మడిపల్లి కాలనీ, అంకంపల్లి, మడిపల్లి, ఆశన్నపల్లి, పెగడపల్లి, గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, రైతులతో కలసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... మూడు సీజన్లు గింజ కటింగ్ లేకుండా రైతుల వరి ధాన్యం కొనడం జరిగిందని ఈ నాలుగో పసలుకు కూడా గింజ కటింగ్ ఉండదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వములో 10 సంవత్సరాలు రైతుల వరి ధాన్యము నుంచి క్వింటాలుకు 10 నుంచి 15 కిలోల వరకు కోతబెట్టి రైతన్నలను ఇబ్బందికి గురి చేశారని అన్నారు. ఈ నియోజకవర్గంలో ఈ వేసంగిలో కూడా మన ప్రజా ప్రభుత్వం సహకారంతో ప్రతి పంటకు సాగునీరు అందించానని అన్నారు. ఎస్సారెస్పీ కాలువలు, హుస్సేన్ మియా వాగును నమ్ముకొని పంట వేసిన ప్రతి రైతు గుంట భూమి ఎండకుండ సాగునీరు అందించడం జరిగింది అని గతంలో వేసంగిలో ఎప్పుడు ఎస్సారెస్పీ సాగునీరు అందని ఎదులపూర్, పెద్దరాతుపల్లి, వెన్నంపల్లి, మల్యాల జగ్గయ్యపల్లి ,మిర్జంపేట, కాల్వ శ్రీరాంపూర్, ఊషన్నపల్లె, కిష్టంపేట తదితర గ్రామాలకు డి 83, డి 86 కాల్వల ద్వారా సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడడం జరిగిందన్నారు. అనుకోకుండా అకాల వర్షం పడితే రైతుల తడిసిన ధాన్యాన్ని ఉప్పు నీళ్ళు కలిపి ఎండబోసి ఆ ధాన్యమును ప్రత్యేకంగా కాంటాలు పెట్టిస్తే గింజ కటింగ్ లేకుండా అమ్మిచ్చే బాధ్యత నాది అని అన్నారు. సన్న వడ్లకు గత వాన కాలంలో మన నియోజకవర్గంలో 59 కోట్ల 62 లక్షలు రైతులకు బోనస్ ఇవ్వడం జరిగింది అన్నారు. ఈసారి కూడా సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు.

# అమరుల స్ఫూర్తితో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త:

కాషాయ జెండా కోసం బలిదానం చేసి అమరులైన కార్యకర్తలకు కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించిన బీజేపీ కార్యకర్తలు పెద్దాపూర్ గ్రామంలో గావ్ ఛలో బస్తీ ఛలో నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి బీజేపీ జెండా కోసం అసాంఘిక శక్తుల చేతుల్లో బలిదానం అయిన కార్యకర్తలు, బీజేపీ ఆవిర్భావం నుండి కమలం జెండా కోసమే జీవితాంతం పనిచేసి అమరులైన నాయకుల స్ఫూర్తితో బీజేపీ బలోపేతానికి కృషి చేసి పూర్వ వైభవం కోసం అహర్నిశలు పాటుపడదామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ మేరకు శనివారం సాయంత్రం జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో ఛలో గావ్ ఛలో బస్తీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ సంస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతీ బూత్ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరుస్తున్నామని చెప్పారు.నమ్మిన సిద్ధాంతం కోసం నక్సలైట్లను ఉగ్రవాదులను ఎదురించి,బీజేపీ జెండా వదలకుండా ప్రాణత్యాగాలు చేసిన కార్యకర్తలు బీజేపీకి గర్వకారణమని వారి బలిదానాలు నేటితరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. జూలపల్లి మండలంలో సీనియర్ కార్యకర్తలైన గుడిపాటి పాండురంగారెడ్డి, దేవసాని ఉమాపతి, దామెర ప్రభాకర్ రెడ్డి,గీస సుధాకర్, కంకణాల కొమరయ్య,ఆకారపు రవీందర్ రెడ్డి,అమరగాని రవీందర్ గౌడ్,పిట్టల వెంకటేశం లాంటి ఎంతో మంది కార్యకర్తలు ఊపిరున్నంతవరకు జీవితాంతం పార్టీ కోసమే బతికి అమరులయ్యారని వారిని స్మరించుకుంటూ,వారి ఆశయ సాధన



కోసం కార్యకర్తలంతా కృషిచేసి మండలంలో పూర్వ వైభవం దిశగా పార్టీని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా అమరులైన ఆయా కార్యకర్తల ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ సర్పంచ్ కంకణాల జ్యోతిబస్,పెద్దల్ల ఐలయ్య,తీగల అశోక్,కొమ్మ ఐలయ్య,దొడ్ల రాజయ్య,సంకెండ్ల నర్సయ్య, మల్కాపురం నర్సయ్య, శాంతన్ రెడ్డి,పెసరు రాజు,పెసరు అంజయ్య,వడ్లకొండ సంపత్ గౌడ్, బొజ్జ వెంకటేష్,దాడి చిన్న మల్లయ్య,ఉప్పుల మని,ఉప్పుల రాము,పర్శరాములు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాల శుద్ధి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పార్టీ నాయకులు కడుముల సంజీవ్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామగుండం అంబేద్కర్ చౌక్ వద్ద, ఎన్టీపీసీ ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డు వద్ద గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేసి, పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతర బిజెపి జెండాను ఆవిష్కరించారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా ప్రతీ రోజూ ఒక్కో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, నాయకులు కోమల మహేష్, మచ్చ విశ్వాస్, తోట కుమారస్వామి, రేగొండ రాజన్న, రేగొండ వెంకటేష్, సీనియర్ నాయకులు బాలసాని సత్తయ్య గౌడ్, గోలివాడ యాదవ్, శివ రామకృష్ణ, ఆశీస్ అగర్వాల్, నందు ముందడ, మహాత్మా ఆనంద్, సతీష్ రెడ్డి, పల్లికొండ నర్సింగ్, విజయ్ సింగ్, హరి సింగ్, సంతోష్, మైనారిటీ సెల్ కమిటీ సభ్యులు ఖాజా, ఎరుకొండ తిరుపతి, బండారి శ్యాం, జక్కుల నరహరి, బియ్యాల మహేందర్, భాస్కర్, అందె రాజ్ కుమార్ చారి, మామిడి వీరేశం, జనగామ శివరాం తదితరులున్నారు.

# సంఘీభావ నిధికి 21,780 విరాళం

**విరాళం అందించిన వారికి కృతజ్ఞతలు**

**తెలిపిఎస్‌సిఐయు ఆర్జీ I కార్యదర్శి మెండే శ్రీనివాస్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 10, 11, 12 తేదీలలో సేకరించిన సామాజిక ఉద్యమ నిధి లెక్కింపు కార్యక్రమాన్ని గోదావరిఖనిలోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘీభావ ఉద్యమ నిధి వివరాలను ఆయన వెల్లడిరచారు. మొత్తం 21,780 రూపాయలు విరాళాలు అందించారని, ఇందులో జిడికె 1, 3వ గనిలో 2837 రూపాయలు, 2వ గనిలో 4901 రూపాయలు, 2ఎ గనిలో 1670 రూపాయలు, ఓసిపి5లో 4382 రూపాయలు, ఎస్అండ్ పిసిలో 2030 రూపాయలు, ఏరియా వర్క్ షాప్‌లో 4280 రూపాయలు, జిడికె 11వ గనిలో 1680 రూపాయలు అందజేశారని, సేకరించిన నిధి మొత్తాన్ని సిఐటియు జిల్లా కమిటీ ద్వారా రాష్ట్ర కమిటీకి అందజేస్తామని తెలిపారు. సంఘీభావ నిధికి విరాళం అందించిన సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఉద్యోగులకు, అధికారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలో శ్రమ దోపిడీ, సామాజిక అణిచివేత, కుల వివక్షల అంతంకై పోరాడుతున్న కెవిపిఎస్, గిరిజన సంఘం, సామాజిక ఉద్యమకారులకు అండగా సిఐటియు నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్షులు ఆరెపల్లి రాజమోళి, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, ఎస్‌కె గౌస్, ఫిట్ కార్యదర్శులు దాసరి సురేష్, అన్నబోయిన శంకరన్న, వంగల శివరాం రెడ్డి తదితరులున్నారు.






# ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్‌కాలనీలో క్రైస్తవులు మట్టల ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాలనీలోని సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చి సభ్యులు మట్టల ఆదివారం సందర్భంగా ఖర్జూరపు మట్టలు చేతబూని యేసుక్రీస్తు కీర్తనలు ఆలపిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి బిల్డింగ్ డిపార్ట్‌మెంట్ మీదుగా చర్చి ఆవరణలోకి ప్రవేశించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవరెండ్ కే.బ్యులా వాట్సన్ మాట్లాడుతూ 2025 సంవత్సరాల క్రితం ఏసుక్రీస్తు దేవాలయంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా జయహోత్సవంతో అక్కడున్న పేద ప్రజలు ఖర్జూరపు మట్టలతో నేలపై బట్టలు పరిచి యేసుక్రీస్తును స్వాగతించినట్టుగా, అనంతరం దేవాలయంలోకి ప్రవేశించి దేవాలయాన్ని శుద్ధికరించిన దినంగా ఆచరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలకు మట్టల ఆదివారం శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు, సండే స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రితో బొగ్గు విశ్రాంత ఉద్యోగుల సమావేశం

## పలు సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

బొగ్గు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘాల నాయకులు



హైదరాబాద్‌లోని స్వగృహంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని ఆదివారం కలిసి సమావేశమై మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ పెంచాలని, బొగ్గు గనుల్లో పని ప్రమాదకరమైందని, ఎన్నో అవస్థలు పడి సింగరేణి, కోల్ ఇండియా కంపెనీలు లాభాల బాటలో పయనించడానికి ఎన్నో త్యాగాలు చేశారని, పదవీ విరమణ తరువాత పెన్షన్ పెరుగుదల లేకపోవడంతో పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారని, లాభాలు అర్జిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలైన చమురు సంస్థలు ఓఎన్‌జిసి, నాల్కో కంపెనీలోని విశ్రాంత ఉద్యోగులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి అభినందన పూర్వక ప్రత్యేక ఆర్థిక సహకారం అందిస్తున్నారని, అదేవిధంగా సింగరేణి సంస్థ లాభాలు గడిస్తున్నందున సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా ప్రత్యేక ఆర్థిక సహకారం అందించాలని కోరారు. అనంతరం వినతి అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ బొగ్గు విశ్రాంత ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తానని, సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ప్రత్యేక ఆర్థిక సహకారం కోసమై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ వ్రాస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వాసుదేవ రావు, ప్రధాన కార్యదర్శి జెవి.దత్తాత్రేయులు, కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కెఆర్‌సి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.బాబు రావు, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్ రావ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంను ఏర్పాటు చేసిన బిఎంఎస్ నాయకులు పులి రాజి రెడ్డికి రిటైర్డ్ ఉద్యోగులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.




# భారత రాజ్యాంగ వాస్తు శిల్పి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

## చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల, ప్రభాత వార్త

ప్రపంచ మేధావి డా బి ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందనీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి స్ఫూర్తి అంబేద్కర్ రాజ్యాంగం అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. ఆదివారం మల్యాల మండలంలోని ఒబులాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రోజు అన్ని వర్గాల ప్రజలు సమానంగా ఫలాలు అనుభవిస్తున్నారంటే అది అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగ ద్వారానేనని అన్నారు. సమాజంలోని అన్నివర్గాల ప్రజల కోసం కులాలకు, మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అంబేద్కర్ అనికొనియాడారు.కేసీఆర్ పాలనలోదాదాపు 146 కోట్లతో అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించింది.మొత్తం 11.7 ఎకరాల స్థలంలో అంబేద్కర్ స్మృతివనంలో ఈ విగ్రహం ఏర్పాటు చేశారు. విగ్రహం చుట్టూ 2.93 ఎకరాల్లోల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ ఏర్పాటు చేశారు. విగ్రహం కింది భాగంలో అంబేద్కర్ ఫొటో గ్యాలరీ, మ్యూజియం, ఆడియో విజువల్ గది ఏర్పాటు చేశారు.సచివాలయనికి డా.బి ఆర్ అంబేద్కర్ పేరు పెట్టి చరిత్ర లో నిలిచి



పోయారన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లు సాగర్ రావు, మధుసూధన్ రావు, మాజీ ఎంపీటీసీ బుజ్జయ్య, పద్మతిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ సరోజమల్లేశం, మాజీ జడ్పీ కోఆప్షన్ సుభాన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మ్యాక గంగయ్య, ఉపాధ్యక్షులు బడుగు అంజయ్య, సెక్రటరీ చిట్యాల సూరజ్, జాయింట్ సెక్రటరీ వెంకట రాజాం, ట్యాషి యర్ చెవుల మద్ది మొండయ్య, విగ్రహ కమిటీ కార్యవర్గ సభ్యులు చిట్యాల మురళి, చెవుల మద్ది రాములు, బడుగు దిలీప్, దాసరి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయ వార్షిక ఆదాయ వ్యాయాల సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త,



సాయిబాబా ఆలయ ట్రస్టు కమిటీ అద్యక్షులు గుర్రం హన్మంతరెడ్డి అధ్యక్షతన మార్చి 2024 మార్చి 2025 సంవత్సర వార్షిక ఆదాయ, వ్యయాల సమావేశం ను నిర్వహించారు ఈ సమావేశంలోఆలయ ట్రస్ట్ కోశాధి కారి దండె లింగన్న ఆదాయ వ్యయాలు ట్రస్టు సభ్యులకు వివ రించడం జరిగింది.ఆదాయ, వ్యయాలు ట్రస్టు సభ్యులు క్షుణంగ పరిశీలించి సమ్మతించారుఈ కార్యక్రమంలో ట్రస్టు కమిటి సభ్యులు ప్రధాన కార్యదర్శి దోలి రాజయ్య దూస రాము, కొల్లూరి ఆనందం,తాటిపెల్లి అంజయ్య ,కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, గుర్రం చంద్రారెడ్డిట్రస్టు సభ్యులు ఇప్పనపెల్లి సాంబయ్య, నలుమాచు రామక్రిష్ణ, పెరుమండ్ల గంగయ్య, బోయినిపల్లి నర్సింగరావు, సిరిపురం ఆనందం, దండె రాజయ్య పాల్గొన్నారు.

# తాటిపల్లిలో ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మల్యాల, ప్రభాతవార్త




మల్యాల మండలం తాటిపల్లిలో ఆదివారం జగిత్యాల చెందిన వాణి హాస్పిటల్, శ్రీరామ న్యూరో సైకియాట్రిస్ట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది, ఈ సందర్భంగా పలు రకాల వ్యాధి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్ష నిర్వహించి మందులను అందజేశారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి, రాజిరెడ్డి,వైద్యులు ప్రణయ్, సంతోష్ కుమార్ స్వాతి, తోపాటు ఆసుపత్రి నిరాహకులు గోపాల్, విజయ్ కుమార్ తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# అంజన్న జయంతిలో తప్పిపోయిన బాలుడిని అప్పగించిన పోలీసులు

మల్యాల, ప్రభాతవార్త




కొండగట్టు అంజన్న ఆలయంలో జరుగుతున్న చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు వచ్చిన సందర్భంగా ఏడు సంవత్సరాల బాలుడు తప్పిపోయాడన్న సమాచారం మేరకు, శనివారం అర్ధరాత్రి 3 నా గంటలకు ప్రాంతంలో తప్పిపోయిన బాలుడు పోలీసులు వెతికి సంబంధిత కుటుంబానికి అప్పగించారు, కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన సంతోష్ కుమారుడైన మనీష్ అనే బాలుడు ని అతని తాత పోచమల్లుకు పూర్తి వివారణ జరిపిన అనంతరం జయంతి ఉత్సవాల విధులు నిర్వహిస్తున్న పెగడపల్లి ఎస్సై రవి కిరణ్, హోంగార్డులు వెంకటేశ్వర్లు ,రాజమౌళి అప్పగించినట్లు తెలిపారు,

# గాయకుడు చీకట్ల లచ్చయ్యకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ గాయకుడు చీకట్ల లచ్చయ్యకు అరుదైన సన్మానం చేశారు ఈ మేరకు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో నీ గానమే నా ప్రాణం అనే అంశంపై జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలోనిర్వహించిన భక్తి పాటలలో చీకట్లో లచ్చయ్య పాల్గొని తన కంఠమాధుర్యాన్ని పలువురు భక్తులకు వినిపించారు ఆయన పాడిన భక్తి పాటలకు ఎందరో భక్తులు పరవశించిపోయారు గతంలో కూడా చీకటి లచ్చయ్య జిల్లా రాష్ట్రస్థాయిలో ఎన్నో అవార్డులను పొందారు ఈ సందర్భంగా ఆయనను చొప్పదండి పట్టణవాసులు పలువురు ప్రత్యేకంగా అభినందించారు

# పోస్టుమాన్ ఎం టి ఎస్ డివిజన్ కార్యదర్శిగా ఓరుగంటి విష్ణువర్ధన్

.చొప్పదండి ప్రభాతవార్త,



భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ - పోస్టుమాన్ ఎం.టి.ఎస్ కరీంనగర్ డివిజన్ కార్యదర్శిగా చొప్పదండి కి చెందిన ఓరుగంటి విష్ణువర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ ప్రధాన పోస్టాఫీస్లో పోస్టల్ ఉద్యోగుల సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రావణ్ ప్రకటించారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ, పోస్టల్ ఉద్యోగుల హక్కుల సాధన, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, బీఎంఎస్ నేతృత్వంలోని యూనియన్ వేదికగా ఉద్యోగుల సమస్యలకు సమగ్ర పరిష్కారాలు తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.వీరు గతంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో జిల్లా రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు నిర్వహించడమే కాక, చొప్పదండి పట్టణ ప్రముఖ్గా కూడా సేవలు అందించారు.

# సేవకు తరలి వెళ్లిన జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయానికి అనుబంధంగా ఉన్న జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు తిరుమల తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో సేవ చేయడానికి కదలి వెళ్లారు ఈ మేరకు 15 మంది సరస్వతి సేవాదళ్ సభ్యులు ఆదివారం సాయంత్రం తిరుపతికి వెళ్లారు ఈ కార్యక్రమంలో గుర్రం ఆనంద రెడ్డి పుల్యాల లక్ష్మారెడ్డి దండే రవీందర్ దండే రమాదేవి ఎం విజయ పి రమాదేవి సిహెచ్ సరళ ఎం కనకలక్ష్మి సిహెచ్ భాగ్య జ్ఞానేశ్వరి బి సిద్దార్థ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# పలు గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త** కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పైడిమడుగు, జోగిన్ పల్లి గ్రామాల్లో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు గారి ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొంతం రాజాం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి లు మాట్లాడుతూ బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లే అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, కోరుట్ల మండల కిసాన్ సెల్ బొల్లె నర్సయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గంగనర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేష్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు మరిపెల్లి జనార్ధన్, ఉపాధ్యక్షులు దుంపల అశోక్,యూత్ అధ్యక్షుడు మ్యాకల రాకేష్, శ్రీనివాస్,ఆసిరెడ్డి రాజేశం, దొమ్మాటి నరేందర్ గౌడ్, పెద్ది సత్యం రెడ్డి, గాజర్ల కిష్టా గౌడ్, సురేష్, మోహన్ రెడ్డి, ప్రకాష్, నరాల రాజశేఖర్, రాము గౌడ్ గ్రామ ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగమ శాస్త్ర నిబంధనల మేరకే ఆలయ అభివృద్ధి జరగాలి

**- అనువంశిక అర్చకుల సమావేశంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి ఆగమ శాస్త్ర నిబంధనల మేరకే జరగాలని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు, అనువంశిక అర్చక ట్రస్ట్ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. దేవాలయ అభివృద్ధిలో ఇక్కడి అనువంశిక అర్చకుల కుటుంబాలకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం శంకర మఠం సమావేశ మందిరంలో సమావేశం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న దేవస్థానం అభివృద్ధికి 70 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గత సంవత్సరం నవంబర్ 20న రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని, ప్రస్తుతం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు సంబంధించి రూపకల్పన చేస్తున్నారని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉన్నతాధికారుల బృందం క్షేత్ర స్థాయిలో ఆలయాన్ని పరిశీలించనున్నారని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయంలో తొలి అభివృద్ధి పనులు 1974లో జరిగాయని, ఈ పనులకు శృంగేరి నుంచి పీఠాధిపతులు హాజరయ్యారని, అయితే ఆ సమయంలో అనువంశిక అర్చక ప్రతినిధులకు అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించారని గుర్తు చేశారు. ప్రస్తుతం అలాకాకుండా అనువంశిక అర్చక ప్రతినిధుల ప్రమేయం లేకుండానే విస్తరణ పనులను ముందుకు సాగిస్తున్నారని తెలిపారు. అనువంశిక అర్చక ప్రతినిధుల బృందాలు, శృంగేరి, కంచి, పుష్పగిరి పీఠాధిపతులను కలుపుకొని సమస్యలను నివేదించనున్నట్లు ఈ సందర్భంగా సమావేశంలో తీర్మానించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఐటి మంత్రి శ్రీధర్‌బాబు, ఎండోమెంట్ కమిషనర్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌లను కలిసి తమ సమస్యలను నివేదించాలని సమావేశంలో తీర్మానించారు. వేములవాడ లాంటి పెద్ద ఆలయాన్ని అనువంశిక అర్చకత్వాన్ని పునరుద్ధరింపజేయాలని పీఠాధిపతులకు అధికారపూర్వకమైన లేఖలను రాష్ట్ర ముఖ్యమంత్రికి, దేవాదాయ శాఖ మంత్రులకు ఇచ్చేందుకు ఈ సమావేశంలో తీర్మానించారు. అదేవిధంగా యాదగిరిగుట్ట, భద్రాచలం, ధర్మపురి, కొండగట్టు, బాసర, వరంగల్ భద్రకాళి, జోగులాంబ అలాంటి ఆదాయం ఉన్న దేవాలయాలలో కూడా అనువంశికక అర్చకత్వాన్ని పునరుద్ధరింప జేయాలని, పీఠాధిపతుల నుంచి ఒత్తిడి తెచ్చేందుకు సమావేశంలో తీర్మానించారు. అదేవిధంగా గత 15 ఏళ్ల నుంచి దేవస్థానంలో ఖాళీగా ఉన్న అర్చక పోస్టులను అర్హత కలిగిన అనువంశిక కుటుంబాల అర్చకులచే భర్తీ చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో అనువంశిక అర్చక సంఘం కార్యదర్శి మామిడిపల్లి రాజన్న, సంఘం నాయకులు మాజీ సర్పంచ్ ప్రతాప చంద్రమౌళి, డాక్టర్ మధు రాధాకిషన్, ఉపాధ్యాయులు సాంబశివుడు, పురాణం రాము, బుడెంగారి మహేష్, అప్పాల కృష్ణచంద్ర, శ్యాం, మామిడిపల్లి కృష్ణమూర్తి, వరుల సతీష్, శ్యాం, మామిడిపల్లి వెంకటేశం, రాగంపేట దేవేందర్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## రామన్నపేటలో మాజీ స్పీకర్ వర్ధంతి వేడుకలు

చందుర్తి ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి వేడుకలను చందుర్తి మండలం రామన్నపేట గ్రామం లో వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపుమేరకు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భీమరాజు కనకరాజు ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, తెలుగు రాష్ట్రాలకు శ్రీపాదరావు చేసిన సేవలను కనకరాజు కొనియాడారు, ఈ కార్యక్రమం లో నాయకులు ముదిగంపెల్లి కిషన్,నారాయణ, హన్మంత్, తిప్పని పోశెట్టి, చిన్నవేణి బాబు,దుమ్మ శంకర్,భీమరాజ్ ఆనందం,బూమయ్య, పత్తిపాక రాజయ్య, రాజేశం, గంగన్న, మల్లయ్య, మ్యాకల దేవయ్య, జితేందర్ పాల్గొన్నారు.

# దేశం ఓ గొప్ప ప్రకృతి ప్రేమకున్ని కోల్పోయింది

**- పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ ప్రకృతి ప్రకాష్**

**- పద్మశ్రీ వనజీవి రామయ్య పార్థివ దేహానికి నివాళి**

కొనరావుపేట, ప్రభాతవార్త.

దేశం ఓ గొప్ప ప్రకృతి ప్రేమకున్ని కోల్పోయిందని పద్మశ్రీ వనజీవి రామయ్యను ఉద్దేశించి పర్యావరణ ప్రేమికుడు కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన డాక్టర్ ప్రకృతి ప్రకాష్ అన్నారు. వన ప్రేమికుడు పద్మశ్రీ దరిపల్లి వనజీవి రామయ్య శనివారం తుదిశ్వాస విడవగా, డాక్టర్ ప్రకృతి ప్రకాష్ ఖమ్మం వెళ్లి రామయ్య పార్థివ దేహానికి నివాళి అర్పించారు. ఆదివారం ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో రాజయ్య అంత్యక్రియలు ప్రభుత్వ పరంగా జరుగగా ఆయన




పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కోటి



మొక్కలు నాటి ప్రకృతి వనంగా మార్చడానికి పద్మశ్రీ వనజీవి రామయ్య ఎంతో కృషి చేశారని అన్నారు. పర్యా వరణం పట్ల రామయ్య సేవలు చిరస్మరణీయమని అన్నారు. నేటి తరం చెట్లను కాపాడి, బావితరాలను కాపాడాలని, వనజీవి రామయ్య బాటలోనే తాను కూడా నడుస్తానని అన్నారు.

## బిఎస్ఎన్ఎల్ టవర్‌కు రక్షణ చర్యలు చేపట్టండి

చందుర్తి ఏప్రిల్ 13 ప్రభాతవార్త:




చందుర్తి మండలం సనుగుల గ్రామంలో శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయానికి వెళ్లే రహదారిలో ఒర్రెను ఆనుకొని బిఎస్ఎన్ఎల్ టవర్ ను ఏర్పాటు చేశారు, మారుమూల గ్రామానికి బిఎస్ఎన్ఎల్ సేవలను అందించాలనే ఉద్దేశంతో అధికారులు పది సంవత్సరాల కిందట సెల్ టవర్ నిర్మించారు, ఈ టవర్ ఒర్రె పక్కన ఉండడంతో ప్రతి సంవత్సరం కురిసిన వర్షానికి ఒర్రె కోతకు గురికావడంతో టవర్ ప్రమాద స్థాయికి చేరింది, ఈ సంవత్సరం భారీ వర్షాలు కురిస్తే టవర్ కూలిపోయే ప్రమాదం ఉంది, బిఎస్ఎన్ఎల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలిపారు, ఇప్పటికైనా టవర్ చుట్టూ సిమెంటుతో వాల్ నిర్మిస్తే ప్రమాదం నుండి బయటపడే అవకాశం ఉంది, వెంటనే బిఎస్ఎన్ఎల్ అధికారులు టవర్ కు రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**- ఫ్యాక్స్ చైర్మన్ సంకినేని రాంమోహన్ రావు**

కొనరావుపేట, ప్రభాతవార్త.



రైతులు ఆరు గాలం కష్ట పడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని కొలనూర్ ఫ్యాక్స్ చైర్మన్ సంకినేని రాంమోహన్ రావు అన్నారు. కొనరావుపేట మండలంలోని కొలనూర్, రామన్నపేట గ్రామాల్లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళారులను విక్రయించి ధాన్యం కొనుగోలు చేస్తే మోసపోతారని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, సింగల్ విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేష్, ఫ్యాక్స్ డైరెక్టర్ నాగిరెడ్డి, ఎఎంసి డైరెక్టర్ వెంకన్న తదితరులున్నారు.

## మర్రిమడ్లలో గావ్ ఛలో... బస్తీ ఛలో...

కొనరావుపేట, ప్రభాతవార్త.

బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా కొనరావుపేట మండలంలోని మర్రిమడ్ల గ్రామంలో బిజెపి నాయకులు గావ్ ఛలో... బస్తీ ఛలో... కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు గోపాడి సురేందర్ రావు పాల్గొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టె రాంచందర్, నాగరాజు, కమ్మరి దిలీప్ కుమార్, కోనేటి రేణుక, మాజీ ఎంపిటిసి బొల్లం శ్రీనివాస్, ఇండ్ల శ్రీనివాస్, జింక రమేష్, రాజు, దేవనర్సయ్య తదితరులున్నారు.

## గుండె పోటుతో సిర్రం ప్రశాంత్ మృతి

**– వెంకట్రావుపల్లిలో విషాదం**

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు, మృదుస్వభావి సిర్రం ప్రశాంత్ (40) గుండె పోటుతో ఆదివారం మృతి చెందాడు. చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలను అనుభవించి ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్న ఆ కుటుంబానికి ఆధారమైన ఎదిగి వచ్చిన వ్యక్తిని కోల్పోవడంతో కుటుంబ దిక్కుతోచని స్థితి పడింది. మృతునికి భార్య, మూడు సంవత్సరాల కొడుకు, వృద్ధురాలైన తల్లి ఉన్నారు. నిరుపేద కుటుంబమైన వారికి కనీసం దహన సంస్కారాలకు కూడా ఇబ్బందిగా ఉండటంతో దాతలు ముందుకు వచ్చి అండగా నిలిచారు. కాగా సిర్రం ప్రశాంత్ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.

## రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ ఈ.శ్రీనివాస రావు ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా కోడె మొక్కులు చెల్లించుకొని, అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఈ రాజేష్, ఏఈఈ శ్రవణ్, పర్యవేక్షకులు శ్రీకాంత్ లడ్డూ ప్రసాదం అందజేశారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీపాదరావు

**- కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు**

**- కేశనపల్లిలో శ్రీపాద రావు 26వ వర్ధంతి**

ముత్తారం, ప్రభాతవార్త:

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాద రావు అని కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో శ్రీపాద రావు 26వ వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరై శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ తన తండ్రి శ్రీపాద తన రాజకీయ జీవితంలో ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచించే వారని, మంథని అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, అన్ని వర్గాల ప్రజల కోసం పని చేశారని అన్నారు. ఆయన సేవలను మంథని ప్రజలను ఎన్నటికీ మరువరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, సింగల్ విండో చైర్మన్ యాదగిరి రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, మాజీ సర్పంచ్



సిరికొండ బక్కారావు, కాంగ్రెస్ నాయకులు తాటిపాముల శంకర్, బక్కతట్ల కుమార్, గోవిందుల ఆనంద్, గంగుల రాజలింగు తదితరులున్నారు.

# మంథని వార్త

## ముత్తారంలో నేడు మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలో మంత్రి శ్రీధర్‌బాబు సోమవారం పర్యటించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30గంటలకు మంథని ఎక్లాస్‌పూర్ వద్ద ఎక్లాసూపూర్ నుంచి ఖమ్మంపల్లి వరకు 11.90కోట్ల రూపాయలతో నిర్మించనున్న రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారని, అదేవిధంగా అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొంటారని, మంథని గంగపురి వద్ద గంగపురి నుంచి ముత్తారం మండలంలోని ఓడేడు వరకు 60 కోట్లతో నిర్మించబోతున్న రోడ్డుకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అంతేగాకుండా మచ్చుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని, 2 కోట్ల ఇజిఎస్ నిధులతో బగుళ్ల గుట్టకు సిసి రోడ్డు ప్రారంభిస్తారని, 14లక్షలతో మ్చుపేట నుంచి బగుళ్ల గుట్ట వరకు నూతన కరెంట్ లైన్ ప్రారంభిస్తారని, అదేవిధంగా అక్కడే ఏర్పాటు చేసే సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. 30కోట్లతో ఓడేడు నుంచి ఖమ్మంపల్లి వరకు ఆర్అండ్‌బి రోడ్డుకు శంకుస్థాపన చేస్తారని, సిఆర్ఆర్ ఎస్సీ కాలనీకి సంబంధించిన 97లక్షల పనులను, ఇజిఎస్ 4.50కోట్ల పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# చిల్లర రాజకీయాలు చేయను

**-అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా**

**-ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని రూరల్ ప్రభాతవార్త:

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా తాను ముందుకు సాగుతానని రాజకీయాలు హుందా తనంగా ఉండేవిధంగా ఉంటానాని రాజకీయాలు చేసే నైజం నాది కాదని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారు. ఆదివారం దివంగత మహానేత మాజీ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతినీ పురస్కరించుకొని మంథని పట్టణంలో శ్రీపాద చౌక్ లో ఉన్న శ్రీపాదరావు విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గం ప్రజలకు తన కుటుంబం ఎప్పటికి రుణపడి ఉంటుందనీ తన తండ్రి శ్రీపాదరావు ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తూ ప్రజల మధ్య నే ప్రాణాలను వదిలారని ఆయన ఆశయ సాధన కోసం తమ కుటుంబ సభ్యులు నిరంతరం కృషి చేస్తారని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు తమ కుటుంన్బ పైన చూపుతున్న ఆదరాభిమానాలు వెలకట్టలేనిది అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా తాను ముందుకు వెళుతానని అన్నారు. కొంతమంది చేసే విధానం తాను చిల్లర రాజకీయాలు చేయనని చిల్లర రాజకీయాలు చేసే వారిని ప్రజలు గమనిస్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేరుస్తుందని రానున్న రోజుల్లో పేదవారికి మరింత చేరువవు తాయని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల కు అందుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కిసాన్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, సింగిల్ విండో



చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, మున్సిపల్ మాజీ చైర్మన్ రమ సురేష్ రెడ్డి, శ్రీపతి బానయ్య, పర్షవేన మోహన్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ

మంథని రూరల్ ప్రభాతవార్త:



సామాజిక న్యాయసాధన క్యాంపస్లో భాగంగా ఆదివారం సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్లకార్డులతో బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి సర్కార్ అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగిస్తుందని భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని విమర్శించారు భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ని తీసుకువచ్చి రాచరిక పాలన తేవడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు భారత రాజ్యాం గాన్ని రక్షించుకోవడానికి సామాజిక న్యాయ సాధన కోసం జరిగే పోరాటంలో అంబేద్కర్ రిస్టులు అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు కలిసి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావు రవి సిఐటియు నాయకులు సింగారపు గట్టయ్య, రాజయ్య, మల్లేష్, జంపయ్య, సమ్మయ్య, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బహిరంగ సభకు రూ.2లక్షల విరాళం

గోదావరిఖని, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభకు దళిత బంధు లబ్ధిదారులు 2లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ మేరకు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్‌కు చెక్కును అందజేశారు. కెసిఆరే మళ్లీ సిఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, సభను దళిత సమాజం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పాముకుంట్ల భాస్కర్, నీరటి శ్రీనివాస్. చింటూ, శ్రవణ్, కొర్రి ఓదెలు, కోడి రామకృష్ణ, అయిత నాగరాజు, రొడ్డ లక్షి ్మ, శాంతలక్షి ్మ, హరికృష్ణ తదితరులున్నారు.

## రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ యోగానంద లక్షీ ్మ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, పెద్దపూర్ మాజీ ఎంపిటీసీ గొట్టిముక్కుల రజిని రవీందర్ రెడ్డి, తొగరు శ్రీనివాస్, కొండపల్లి కృష్ణమూర్తి, సంకెండ్ల లక్ష ్మణ్, గడ్డమీది శ్రీనివాస్, కల్లెపెల్లి నవీన్, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎనలేనివి మాజీ స్పీకర్ శ్రీపాద రావు సేవలు

**మాజీ మున్సిపల్ ్చైర్మన్ ఎల్.రాజయ్య**



పెద్దపల్లిలో మాజీ స్పీకర్ శ్రీపాద రావు వర్ధంతిపెద్దపల్లి, ప్రభాతవార్త. రాష్ట్రానికి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌గా దుద్దిళ్ల శ్రీపాద రావు చేసిన సేవలు ఎనలేనివని పెద్దపల్లి, సుల్తానాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎల్.రాజయ్య, గాజుల లక్షి ్మరాజమల్లు అన్నారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 26వ వర్ధంతిని కరీంనగర్ బస్టాండ్ వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీపాద రావు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. శ్రీపాద రావు ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు తూముల శ్రీనివాస్, ఆకుల వివేక్ స్వామి, మంథని మాజీ మార్కెట్ ్చైర్మన్ ఆకుల కిరణ్, కొట్టె రమేష్ పాల్గొన్నారు.

## బిట్టుపల్లిలో ఘనంగా మట్టల ఆదివారం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో మట్టల ఆదివారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సీయోను ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో మట్టల ఆదివారం పురస్కరించుకొని గ్రామంలో మట్టలు పట్టుకొని ర్యాలీ నిర్వహిస్తూ యేసుక్రీస్తు గీతాలు ఆలపిస్తూ మట్టల ఆదివారం ప్రాముఖ్యతను స్థానిక సీయోను చర్చి పాస్టర్ గద్దల రాజేష్ బోధించారు. ఈ కార్యక్రమం లో సేవకురాలు రేఖ, సంఘ పెద్దలు మంథని సదానందం, మంథని శంకర్, మంథని వెంకటేష్ విశ్వాసులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యా క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లి కార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం ఆదివారం కావడంతో పలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి అభిషేకాలు అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేసినారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లికార్జున స్వామి ఆని భక్తుల నమ్మకం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేశారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి

## ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల ప్రభాతవార్త:





ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో నిర్వహించిన మహనీయుల జయంతి ఉత్సవాల వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడారు ఒక్క ఏప్రిల్ నెలలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు రావడం గొప్ప విషయం అన్నారు. ఆ మహనీయుల ఉత్సవ వేడుకలను జరుపుకోవడం మనందరి అదృష్టం అన్నారు. వారి ఆశయాలను మనందరం ముందుకు తీసుకుపోవాలని కోరారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు మాటూరు రత్నం, పోత్కాపల్లి సింగిల్విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, బైరి రవి గౌడ్, కొల్లూరి చందు, అంబేద్కర్ సంఘ నాయకులు మోదుంపల్లి సంపత్, పల్లె కనకయ్య, దొడ్డ శంకర్, కుంచం మల్లయ్య, మాటూరు వెంకటస్వామి, సాతురు అనిల్, హరికృష్ణ, దొడ్డే స్వామి, మధ్యల నరసయ్య, మాటూరి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-రోళ్లవాగు ఆధునీకరణ ప్రాజెక్టుకు**

**153 కోట్ల రివిజన్ సాంక్షన్ మంజూరి**

**-హర్షం వ్యక్తం చేసిన మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి**

సారంగాపూర్ ప్రభాత వార్త:

రైతుల పక్ష పాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం మండలం కేంద్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీర్పూర్ మండలం లో రోళ్ళవాగు 62/ కోట్ల మంజూరితో చేపట్టిన ఆధునీకరణ ప్రాజెక్ట్, క్రమేపి అంచనా వ్యయం పెరగటంతో ఇంతవరకు దాదాపు 130 కోట్ల ఖర్చు చేయబడినప్పటికి గత ప్రభుత్వ హయంలో సంభందింత రివిజన్ సాంక్షన్ మంజూరి చేయబడ లేకపోవడంతో ప్రాజెక్ట్ ఆదునీకరణ కార్యక్రమం ఆరంభింపబడి దాదాపు దశాబ్దకాలం గడుస్తున్నప్పటికి పూర్తి కలేదన్నారు దానితో దిగువ తిట్టుల్లు రైతులు ప్రతి పంటకు సాగు నీరు సక్రమంగా పొందలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతోనే ఇట్టి రోళ్ళు వాగు ఆదునీకరణ కార్యక్రమం పూర్తి చేయ బడలేక స్ల్యూస్ కు గేట్స్ బిగించబడలేకపోవటకు తోడు ముంపుకు గురి అవుతున్న అటవిశాఖకు చెందిన భూమికి ప్రత్యామ్నాయ భూమి కల్పించలేక పోవుటతో పాటు ఇతరత్ర నిర్మాణ పనులను పూర్తి చేయబడుటకు జీవో అర్టి నం. 71 తేది. 10.04.2025 ద్వారా మొత్తం రూ 153 కోట్ల రివైజ్డ్ సాంక్షన్ తెలంగాణ ప్రభుత్వ మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు సంబందింత ఇంజనీరింగ్ అధికారులు వాస్తవంగా రొళ్ళ వాగు ముందు నుండి ఉన్న 0.25 నీటి నిలువ సామర్థం ప్రస్తుతం 1:00 టిఎంసి నీటి నిలువ సామార్థం పెంపు చేయబడుటకు అదనపు ముంపుకు సంబందించి అటవి భూమి ప్రత్యామ్నాయం భూమి కేటాయింపు ఏర్పాటులో జాప్యం జరుగుతున్న దృష్ట్యా కనీసం ఇంతవరకు అమలులో ఉన్నటువంటి 0.25 టిఎంసి నీటి నిలువకు కావలసిన స్ల్యూస్కు గేట్లు బిగించకలిగినచో ఒకటి నీరు వృదా అరికట్ట కలగటంతో పాటు ఎగువ ప్రాంతమైన చెర్ల పెల్లి కండ్లపెల్లి, మంగేళ, రంగాసాగర్ వరకు సాగు నీటిసరఫర ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారుతెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , నీటి పారుదల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో రివైజ్డ్ పరిపాలన మంజూరి రూ॥153 కోట్లకు మంజూరి కల్పించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇంజనీరింగ్ అధికారులు ఇప్పటికైన ప్రత్యేక చొరవతో ఆటవి భూమి బదలాయింపు



లోపు స్ల్యూస్కు కనీసం 0.25 టిఎంసి నీటి నిలువ సామర్థం వరకు గేట్స్ బిగింప చేయుటకు తగు చర్యలు చేపట్టాలన్నారు రాబోయే ఖరీఫ్ నుండి అయిన రోళ్ళవాగు దిగువ ఆయకట్టు రైతుల సమస్యలు తీరేలా చర్యలు చేపట్టాలని అన్నారు బుగర్ర జలాల ఇంకిపోయి . గోదావరి నది తీరాన లిఫ్ట్ లపై ఆధారపడ్డ రైతుల నీరు లేక పోవడం వారి కోసం కోసం ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ చొరవ తో గోదావరి లోకి నిరు విడుదల చేయడం తో రైతుల కు లాభం చేకూరింది అని అన్నారు ఈ కార్యక్రమము లో సారంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ్ర రామచంద్ర రెడ్డి, బీర్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చేర్పూరి శుభాష్, నాయకులు,,జితేందర్ యాదవ్ ముక్క శంకర్ , పోల్సని నవీన్, ఉరుమల్ల లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్,చెకుట శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలోని నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదవ తరగతి చదివిన విద్యార్థులు 1994 -1995 సంవత్సరం పదవ తరగతి పూర్తయిన 30 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకొని యోగక్షేమాలు తెలుసు కున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు చదివిన బడి పరిసరాలను చూసి భాగోద్వేగానికి గురయ్యారు నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదవు తో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపి రెడ్డి, నర్సింగం, ఉపాధ్యాయులు పాల్గొని పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆకారి రాజేశం, బోయిని తిరుపతి, దంపెటి శ్రీనివాస్,బందెల వంశీధర్, పొన్నవేని కొమరయ్య, ఎంపల్లి శ్రీప్రవీణ్, బద్దం తిరుమలరెడ్డి, పి.యతీశ్వర్ రెడ్డి, పి.లింగమూర్తి, తోకల వంశి, గుమ్ముల నర్సయ్య , వి.సుదర్శన్ నూనె రవి, బి.గోపి కిషన్, సిహెచ్ సత్యనారాయణ, కాంపల్లి శేఖర్, ఆర్. వంశీప్రియ, బి.సుజాత, ఏ.పద్మజ, మంజుల, ప్రసన్న కుమారి, టి.విజయ, జి. మంగ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దం నారాయణ రెడ్డి,మహేశ్వర్ రావు,పరశురామ్ గౌడ్, జగిత్యాల పట్టణ నాయకులు కుసరి అనిల్ కుమార్ చెట్పల్లి సుధాకర్,క్యాదాసు నాగయ్య ఉన్నారు

# హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభం

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం ఆవరణలో గల శేషప్ప కళావేదికపై శనివారం శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హనుమాన్ చాలీసా ట్రస్ట్ ఫౌండర్ సంగనబట్ల నరేందర్ శర్మ తోపాటు హనుమాన్ భక్తుల బృందం చే ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించగా, వందలాదిమంది భక్తులు కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం అధికారులు, దేవస్థానం పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## మండలంలో పిఎస్ఆర్ సుడిగాలి పర్యటన

### -పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

### -బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

ఎండపల్లి, ప్రభాతవార్త:






మండలంలో మాజీ ఎంపిపి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు (పీ ఎస్ ఆర్) ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు.పలు ఆల యాల్లో జరిగిన ప్రత్యేక ఉత్సవాలకు పీఎస్ఆర్ హాజరవగా వేదపండితులు పూర్ణ కుంభంతో సాదరంగా స్వాగతం పలికారు. ఎండపల్లి మండలం ముంజం పల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం,అలాగే గొడిశెలపేట గ్రామంలోని చెన్నకేశవ స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు,అనంతరం స్థానిక బిజెపి నాయకులు మల్లెత్తుల భూమయ్య, అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు ఆహ్వానం మేరకు కొత్తపేటలోని వారి జన్నింగ్ మిల్లుకు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం సమకాలీన రాజకీయాల గురించి చర్చించారు.బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం, మండలంలోని పడకల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రెండు కుటుంబాలను పిఎస్ఆర్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల మృతి చెందిన నిమ్మ రాము కుటుంబానికి రూ.10 వేలు అదే విధంగా మేకల సంతోష్ మృతి చెందగా వారి కుటుంబానికి రూ.5 వేలు అందించారు,ఆతర్వాత పాత గుడూర్ గ్రామంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న పోచమ్మ గుడికి వెళ్ళే రహదారి గురించి గ్రామస్థులతో కలిసి చర్చించారు. తాను స్థలాన్ని గుడికి విరాళంగా అందజేస్తానని పీఎస్ఆర్ చెప్పగా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసి హర్షం వ్యక్తం చేస్తూ హర్షధ్వానాలు చేశారు ఈకార్యక్రమం లో జిల్లా రారైస్ మిల్ అధ్యక్షులు నూనెశ్రీనివాస్,,గెల్లి శేఖర్ యాదవ్,జగదీశ్వర్ రెడ్డి,చుక్క శంకర్ రావు సబ్బు కేశవ్, పందిళ్ళ రాజేందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, గోపాల్ రెడ్డి జాడి రాజేశం, కంది విష్ణు, లక్కాకుల శ్రీనివాస్ ,మహేష్, జలంధర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మెన్ జనక్ ప్రసాద్ హైదరాబాద్‌ను ఆదివారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. కోయగూడెం బ్లాక్ 3, సత్తుపల్లి బ్లాక్ 3లను సింగరేణికి కేటాయించాలని, పికె ఒసి 2 డిప్ సైడ్ బ్లాక్‌తోపాటు గోదావరి వ్యాలీ బొగ్గు క్షేత్రంలో ఉన్న మరికొన్ని బ్లాక్‌లను ఎంఎండిఆర్ చట్టం సెక్షన్ 11 (ఎ), 17ఎ(2) ప్రకారం సింగరేణికి కేటాయించాలని, శ్రవణపల్లి బ్లాక్‌ను 10వ విడత బొగ్గు వేలం నుంచి సింగరేణికి కేటాయించాలని, అదనంగా సింగరేణి కొత్తగా ప్రతిపాదించిన పివిఎన్ఆర్ ఓసిపి, జెడికె 11 ఓసిపి, ఆర్‌కె 7 అండ్ ఎన్‌టి ఓసిపి, కెకె 1 అండ్ 5 ఓసిపి, చెన్నూరు ఓసిపి, తాడిచర్ల ఓసిపి 2, ప్రాణపల్లి ఓసిపి, సత్తుపల్లి బ్లాక్ 3 ప్రారంభించేందుకు అవసరమైన అనుమతులు, క్లియరెన్స్‌లు త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-సన్న వడ్లకు బోనస్ తో రైతుల్లో ఆనందం**
**-ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

మంథని రూరల్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడా లేని విధంగా సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లించడంతో రైతుల్లో సంబురం నెలకొందని ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రైతును రాజుగా చూసేందుకు తమ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ లాంటి తదితర పథకాలను అమలు చేసి రైతుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిందని అన్నారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు బోనస్ చెల్లింపు పూర్తి చేశామని, ఈమారు కూడా యధావిధిగా రైతులకు సన్న వడ్లకు బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుకు ఏ విధంగా భరోసా ఇచ్చామో పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా అదే భరోసాను రైతులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాళ్ కు 4కిలోల కోత విధించిందని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యంలో గింజ కటింగ్ లేకుండా ధాన్యం డబ్బులు చెల్లింపు చేసి న్యాయం చేయడం జరిగిందని అన్నారు. రైతులకు ధాన్యం అమ్ముకోవడంలో ఇబ్బంది కలగకుండా ఎక్కడ అవసరమైతే అక్కడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి ప్రభుత్వమని అన్నారు. గత ఖరీఫ్ సీజన్ లో తమ సహకార సంఘం ద్వారా3,69,823.60క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 4812 మంది రైతుల నుంచి సేకరించిన 3,42,396.40 క్వింటాళ్ల సన్న ధాన్యానికి రూ.17కోట్ల 11 లక్షల98వేల 200 రైతుల బ్యాంక్ ఖాతాల్లో బోనస్ రూపేణా జమ చేయడం జరిగిందని తెలిపారు. ముందుగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంత్రి శ్రీధర్ బాబుకు మెడలో కండువా వేసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, రావికంటి సతీష్ కుమార్, సిరిమూర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ ్ర, ఉడుత మాధవిపర్వతాల్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, మాజీ ఎంపిపి కొండ శంకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్, రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్లి రమసురేష్ రెడ్డి. మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, మాజీ కౌన్సిలర్లు వీకే.రవి, చొప్పకట్ల హనుమంతరావు, నక్క నాగేంద్ర, కుర్ర లింగయ్య, నాయకులు పేరవేన లింగయ్య, వొడ్నాల శ్రీనివాస్, అజీంఖాన్, కుడుదుల వెంకన్న, మూల పురుషోత్తం రెడ్డి, సరోజన, మంథని సత్యనారాయణ, శ్రీరాంభట్ల శ్రీనివాస్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నరేష్, ఏఎంసి సెక్రటరీ సతీష్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

నూకలమర్రి, వట్టెముల, ఫాజిల్ నగర్ లో ధాన్యం కొనుగోలు ప్రారంభంమహిళా సమైక్యకు 30 లక్షలతో బస్సు మంజూరు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, వట్టెంలా, ఫాజులు నగర్ గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి కింద ఐకేపీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగోలు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు.. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు..సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకున్నామని పేర్కొన్నారు..పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలన్నారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడం కోసం ఇందిర మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 600 కొట్లు పై చిలుకు బ్యాంక్ లింకజ్ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.. రాష్ట్రంలో మొదటి విడతలో మహిళా సమైక్య సంఘాలకు బస్సు మంజూరు చేస్తే వేములవాడ రూరల్ మండల మహిళా సమైక్య కు 30 లక్షలతో బస్సు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తాం అన్నారు..రాజీవ్ యువ కిరణాలు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు..

# హక్కుల సాధనతో పాటు బాధ్యతలు నెరవేర్చాలి

**-మానవ మేధస్సుకు పదును పెట్టాలి**
**-విద్యార్థులకు చదువే ఆయుధం**
**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాత వార్త:



హక్కుల సాధనతో పాటు దేశ పౌరులుగా బాధ్యతను కూడా నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా శాతవాహన యూనివర్సిటీలో సమగ్రాభివృద్ధికి సంక్షేమ పథకాలు అనే అంశం పై వర్క్ షాప్ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. అందుకు చదువు అనే ఆయుధాన్ని స్వీకరించాలని తెలిపారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయులంతా ఉన్నత విద్య అభ్యసించిన వారేనని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి హక్కులు గుర్తుంటాయని, ఆ హక్కుల సాధనకు పోరాడుతారని తెలిపారు. అదేవిధంగా దేశ పౌరుడుగా ప్రతి ఒక్కరూ తన బాధ్యతను కూడా నెరవేర్చాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే ఉన్నత చదువులు అభ్యసించి దేశ అభివృద్ధికి పునాదులు వేశారని తెలిపారు. దేశంలో నాటుకు పోయిన తరతరాల మూఢాచారాలను తొలగించారని అన్నారు. యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు ప్రభుత్వం అందించే పథకాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. టెక్నాలజీని వినియో గించుకుం టూనే మానవ మేధస్సుకు పదును పెట్టాలని సూచించారు. సమాజ సేవలో నేటి యువత తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. నిత్యం పుస్తక పఠనం చేస్తూనే, వివిధ రంగాలలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు.శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ



విద్యార్థులంతా మహనీయుల చరిత్రను తప్పక తెలుసుకోవాలన్నారు. విద్యా ర్థులు మార్గాలను భవిష్యత్తు తరాలు అనుసరిస్తాయని విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంతిని ఒక ఉద్యమంలా చేస్తున్నామని, ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు గత చరిత్ర తెలుస్తుందన్నారు. మహనీయులు అందించిన ఫలాలను సద్విని యోగం చేసుకొని విద్యా ఉపాధి రంగాల్లో మంచి ఫలితాలుసాధిం చాలని తెలిపారు. అసమానతలను, రుగ్మతలను రూపుమా పేందుకు, భావి భారత నిర్మాణానికి ప్రణాళికలు రచించిన సమతామూర్తులని ఎప్పటికీ మరువరాదని అన్నారు. మహిళ సాధికారతే దేశ అభివృద్ధిగా చెప్పిన మహనీయుల బాటలో నడవాలని సూచించారు.ఎస్ ఆర్ ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రగతి మార్గానికి దోహదపడే పథకాలు చాలా ఉన్నాయని వాటిని అమలు చేయడమే మహనీయులకు మనమిచ్చే గౌరవమని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి సెమినార్‌కు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సెమినార్ లో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ జాస్తి, ఓ.ఎస్.డి డా. హరికాంత్, కన్వీనర్ డా.మనోహర్, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, మైనారిటీ సెల్ సంచాలకులు డా.ఉమేరా తస్లీమ్, బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ సరసిజా, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సూరేపల్లి సుజాత, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. జయంతి, పరీక్షల నియంత్రణ అధికారి అబ్రరూల్ బకి, ఆచార్య వరప్రసాద్, డా. రంగప్రసాద్, డా. శ్రీవాణి, డా. మునావర్, అధ్యాపకులు డా. జోసఫ్ డా. తిరుపతి, డా. విజయకుమార్, డా. రవికుమార్, డా. రాజు, డా. యశ్వంతరావు, డా. ప్రసాద్, హరికృష్ణ, నరసింహచారి పాల్గొన్నారు.

# క్రీడలు దైనందిన జీవితాన్ని మరింత ఉత్తేజితం చేస్తాయి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



క్రీడలు దైనందిన జీవితాన్ని మరింత ఉత్తేజితం చేస్తాయని, తద్వారా రోజూ వారి జీవితం ఎంతో ఉల్లాసంగా గడుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని హనుమంతునిపేట గ్రామంలో తిరుపతి రావు ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్జన్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరిగింది. హనుమంతునిపేట, కొత్తపల్లి గ్రామాల మధ్య ఈ ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా కొనసాగింది. అనంతరం పోటీలో పాల్గొన్న ఈ జట్లకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత నుంచి చెడు మార్గంలో పోకుండా ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహద పడుతాయని, ఇలాంటి పోటీలను నిర్వహించిన తిరుపతి రావును ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం పెద్దపల్లి మండలం పెద్దకాల్వల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వారికి శేష వస్త్రం కప్పి, వేదోక్త ఆశీర్వచనం చేశారు.

